1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | ఏప్రిల్ 11, 2025 | www.navatelangana.com



పైసలిచ్చుకో... పనిపూర్తిచేసుకో..!

చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామపంచాయతీ పాలన అవినీతి మయంగా మారింది..పైస్తలిస్తనే కాని పని జరగడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ సిబ్బంది వేతనాలతో బిల్లులు డ్రా చేసినట్టు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ కి ఇన్‌చార్జిగా ఉన్న పంచాయతీ కార్యదర్శి ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్నారంటూ గ్రామస్తులు ప్రత్యేక అధికారిగా ఉన్న తహసీల్దార్‌కు వినతి పత్రాలను అందజేశారు.

- గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలతో.. బిల్లులు డ్రా చేసిన వైనం
- ఒక గ్రామ పంచాయతీ నిధులు మరో గ్రామ పంచాయతీకి మళ్లింపు
- గ్రామ కంఠంలోని ఇంటి స్థలాలను.. ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవినీతికి పాల్పడుతున్న ఇన్‌చార్జి కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి : గ్రామస్తులు



అక్రమాలకు పాల్పడుతున్న ఇన్చార్జిగా ఉన్న పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్ విచారణ జరిపించి, విధుల నుంచి తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని, పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్ కురుమేడు ,చింతపల్లి గ్రామాలకు ఇన్‌చార్జిగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, గ్రామపంచాయతీ సిబ్బంది పేరిట వేతనాల చూపించుకుంటూ, ఒక్కొక్కరి పేరు మీద డబ్బులు డ్రా చేసి ఇచ్చేది మాత్రం నామమాత్రం డబ్బులని వారు అంటున్నారు. రాములమ్మ పేరు మీద 12000, మై





భయ్యా పేరు మీద 12 వేల రూపాయలు, పులి కంటి పద్మమ్మ 10868 , కురుమేటి యాదమ్మ పేరు మీద 12 వేల రూపాయలు, ట్రాక్టర్ నడిపే ట్రాక్టర్ డ్రైవర్ కుంభం జనార్దన్ పేరు మీద 60 వేల 132 రూపాయలు, కే .పోషయ్య పేరుమీద 12 వేల రూపాయలు ,కే.శేఖర్ పేరుమీద 14 వేల రూపాయలు వేతనాల పేరుతో డ్రా చేసినారని, వారికి మాత్రం 6000, 5000 కట్ చేసుకుని ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా మాట్లాడితే గ్రామపంచాయతీ నుండి తీసివేసే హక్కు కూడా మాకే ఉంటుందని అనడం గమనార్హం.

కురుమేడు గ్రామ జనాభా 2000 జనాభా ఉన్నప్పటికీ మేజర్ గ్రామపంచాయతీ అయినా ప్రత్యేక అధికారుల పరిపాలనలో అభివృద్ధి పరంగా, పారిశు ధ్యం పరంగా కుంటుపడుతుందని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. కురుమేడు గ్రామపంచాయతీకి సంబంధం లేని వ్యక్తి పేరు మీద 1,8,000 డ్రా చేయడం ఏంటని, ఇన్‌చార్జిగా ఉన్న గ్రామపంచాయతీ నిధుల నుండి అపాయింట్మెంట్ అయిన గ్రామపంచాయతీ పోలేపల్లి రామ్ నగర్ కు నిధులు కేటాయించడం ఏంటని వారు అంటున్నారు. గ్రామపంచాయతీలో రివిజన్ రిజిస్టర్‌లో పేరు నమోదు కావాలంటే, కంప్యూటర్ లో పేరు నమోదు చేయాలంటే , నమోదు చేసిన ప్లాట్ విషయంలో , ఇల్లు నిర్మించుకుంటానికి కొద్దో,గొప్పో లోన్ తెచ్చుకోవాలంటే ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే యాజమాన్య హక్కు ధ్రువీకరణ పత్రం పేరిట వేలకు వేలు, దండుకుంటున్నాడని, యాజమాన్యం హక్కు ధ్రువీకరణ పత్రం పొందిన వారు ఆరోపిస్తున్నారు. అసలు పైసలు ఇవ్వంది ఫైలు కదలదని కదిరిన అది రిజిస్ట్రేషన్ కాదని, పైసలు ఇస్తే ఎలాంటి పని అయినా చేసి పెడతానని వారు అంటున్నారు. గ్రామపంచాయతీ లోని మోటర్లు, వీధిలైట్లు, మోటర్ లోని మోటార్ పైపులు, చెడిపోయిన మోటార్లు గ్రామపంచాయతీకి తీసుకువచ్చిన తర్వాత ప్రత్యేక అధికారి తహసిల్దార్ ఉన్నప్పటికీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పాత ఇనుము కొనే వ్యాపారస్తులకు అమ్ముతు, గ్రామస్తులకు పట్టు పడడం దీంతో ఊడయించిన గ్రామ కార్యదర్శి తనకు సంబంధం లేకుండా గ్రామ సిబ్బంది అమ్ముతున్నాడడం, ట్రాక్టర్ డ్రైవర్ జనార్దన్ పై కోపగించుకోవడం, ఒక నాటకీయంగా ఉండటం విశేషం. మోటర్లు చెడిపోయిన, చెడిపోకుండా ఇలా చేసుకుంటూ పోతే



మీకేం పని వస్తదని , గ్రామంలోని అన్ని వార్డులలో తిరుగుకుంటూ గ్రామపంచాయతీ ట్రాక్టర్ నడిపే డ్రైవర్ జనార్దన్ ద్వారా గ్రామపంచాయతీలు విధులు నిర్వహించడం, ఇలాంటి సమస్య వచ్చినా జనార్దన్ చూసుకుంటాడు అనడం, ఏంటని ప్రజల ఆరోపిస్తున్నారు. గతంలో మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గా ఎన్నో అవినీతి అక్రమాలు ఉన్నప్పటికీ , స్వయాన మునుగోడు ఎమ్మెల్యే ఇతని పై అధికారులతో విచారణ చేయించగా అవినీతికి పాల్పడినట్లు రుజువైనప్పటికీ, బదిలీ పేరుతో కురుమేడు గ్రామపంచాయతీకి రావడం ఇక్కడ కూడా అదే పరిస్థితి నెలకొనడం ఎంతో బాధాకరమని వారు అంటున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవతో, అవినీతి

అక్రమాలకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

గౌని జంగయ్య, కురుమేడు గ్రామం

అవినీతికి పాల్పడుతూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్న పంచాయతీ కార్యదర్శిపై ఉన్నతాధికారులు విచారణ జరపి చర్యలు తీసుకోవాలి. కురుమేడు గ్రామపంచాయతీ నిధులు, పోలపల్లి రామ్‌నగర్ గ్రామ పంచాయతీకి ఎలా తరలిస్తారు. ఈ విషయంపై విచారణ జరిపించాలి.

గ్రామపంచాయతీలోని,పాత మోటార్లు పైపులైన్లు ఎలా అమ్ముతారు

బుర్రి యాదయ్య, మాజీ వార్డ్ సభ్యులు

కురుమేడు గ్రామపంచాయతీకి చెందిన చెడిపోయిన మోటార్లు మామూలుగా రిపేరు చేసి నడపడానికి పనికొచ్చే మోటార్లను , పాత ఇనుప సామాను వ్యాపారం చేసే వ్యక్తులకు ఎలాంటి అనుమతులు లేకుండా ఎలా అమ్ముతారు. కార్యదర్శి పై విచారణ జరిపించి, అమ్మిన డబ్బులు గ్రామపంచాయతీకి ఇవ్వాలి. వారిపై చర్య తీసుకోవాలి.

తహసీల్దార్ కు వినతిపత్రం ఇస్తే పట్టించుకోవడం లేదు

పోలమోని చంద్రశేఖర్ ,కురుమేడు గ్రామం

అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఇన్‌చార్జి కార్యదర్శి మురళీమోహన్ పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తే రెండు గంటలు కూర్చున్నప్పటికీ, కనీసం పిలిపించకపోవడం, ఫోన్లో కూడా సంప్రదించి మాట్లాడకపోవడం చాలా బాధాకరం. ఈ విషయంపై తహసీల్దార్‌ను కూడా విచారణ చేయాలి.

ట్రాక్టర్ డ్రైవర్‌ను తొలగించాలి

గాదరి జంగయ్య,కురుమేడు గ్రామం

కురుమేడు గ్రామంలో పంచాయతీ ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ కుంభం జనార్దన్ ను ట్రాక్టర్ డ్రైవర్ నుండి తొలగించాలి. ఎల్ఆర్ఎస్, హౌస్ ట్యాక్స్‌వసూలు చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ జనార్దన్‌పై విచారణ చేపట్టాలి. ఒక ట్రాక్టర్ డ్రైవర్ కారోబారు పనులు చేస్తున్నాడు.

అక్రమాలు చేసినట్టు తేలితే చర్యలు తీసుకుంటాం

తహసీల్దార్ కే. రమాకాంత్ శర్మ

గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై కురుమేడు కార్యదర్శి మురళీమోహన్ పై గ్రామస్తులు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై వాస్తవాలు, ఏమిటి అని విచారణ చేసిన తర్వాత అక్రమాలు చేసినట్లు నిరూపణ తేలితే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

నాపై వస్తున్న ఆరోపణలు సరికాదు

పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్

ప్రత్యేక అధికారుల పరిపాలనలో గ్రామ పంచాయతీ అభివృద్ధి చేయుటకు, నిధులు లేక, గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు లేక, పండగలకి ఇవ్వాలంటే నా సొంతం డబ్బులే వారికి ఇచ్చాను కాబట్టి, ఎవరి పేరో ఒక పేరు రాసుకొని డబ్బులు డ్రా చేయాలి కాబట్టి వారికి జీతాలు ఇచ్చుకుంటూ నా డబ్బులు నేను తీసుకున్నాను. నాపై వస్తున్న ఆరోపణలు సరికావు. నాపై ఆరోపణలు చేసిన వారు గతంలో సీసీ రోడ్డు వేసిన బిల్లు రాలేదని నాపై కావాలని ఆరోపణ చేస్తున్నారు.

శ్రమ దోపిడీ అణిచివేత ,వివక్ష నిర్మూలన కోసం పోరాడుదాం

- సామాజిక న్యాయం సీఐటీయూ అవగాహన సెమినార్‌లో : తుమ్మల వీరారెడ్డి
- మే 20 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండిసలీం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సామాజిక అనిచివేత శ్రమదోపిడీ ,కుల వివక్ష నిర్మూలన కోసం నిరంతరం కార్మిక వర్గం పనిచేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దొడ్డి కొమురయ్య భవన్లో. సీఐటీయూ నల్లగొండ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో న్యాయం-సీఐటీయూ అవగాహన అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి భారతదేశ వ్యాప్తంగా కుల వ్యవస్థ మన దేశాన్ని పట్టిపీడిస్తుంది మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని ఒక దుర్మార్గమైన ఆలోచన బీజేపీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. కుల, మత వర్గ విభేదాల వల్ల కార్మిక వర్గం ఐక్యతకు భంగం కలుగుతుందన్నారు. ఇప్పుడున్న సమకాలీన పరిస్థితుల్లో రాజ్యాంగం ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చిందని అన్నారు. దేశవ్యాప్తంగా మే 20వ తారీకు నాడు సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుంది 100 ఏళ్ల కింద సాధించుకున్న కార్మిక హక్కులను ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం కాలరాసే ప్రయత్నంచేస్తున్నదన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీకి ఇదొక చెంపపెట్టు లాగా ఉండాలి అని అన్నారు. సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షులు ఎండీ సలీం మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యతతోనే పని ప్రదేశాల్లో కనీస వేతనాలు యూనియన్ పెట్టుకునే హక్కులు పీఎఫ్ భువనసు ఇతర చట్టాలన్నిటి కూడా ఈరోజు బీజేపీ ప్రభుత్వం కార్మికులకు లేకుండా చేయాలని ఒక దురుద్దేశంతోనే ఈ కార్మిక చట్టాలను కాలరాసే ప్రయత్నం చేస్తున్నదని దానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలన్నారు. నల్లగొండ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరగబోయే అన్ని కార్యక్రమాల్లో కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని జరగబోయే నిరసన కార్యక్రమాలు మే 20న సమ్మె కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని యూనియన్ జనరల్ బాడీ మీటింగ్లు గేటు మీటింగ్లు కార్యకర్తల వద్ద సమావేశాలు



నిర్వహించుకుని మే 1నాడు మేడే కార్యక్రమాలు నిర్వహించుకుంటూ మే 20వ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె తారీకు వరకు ఆ దఫాల వారిగా నిరసన కార్యక్రమాలు చేయడానికి కార్మికులందరూ నా నాయకులందరూ సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. సీఐటీయూ సమన్వయ కమిటీ కన్వీనర్ దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో ఉండే మన అనుబంధంగా ఉండే అన్ని సంఘాలు కూడా తమ యొక్క కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ఇతర సంబందించిన ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మనం చేసే కార్యక్రమాలు అందరూ కూడా భాగస్వాములు కావాలని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేశారు. అంతకుముందు శ్రామిక మహిళా ఉద్యమ నాయకురాలు విమల రమదేవి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.. సీఐటీయూ పట్టణ నాయకులు అద్దంకి నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాద నరసింహ సిఐటియు నాయకులు మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ కోట్ల అశోక్ రెడ్డి సలివొజు సైదాచారి, పాక లింగయ్య పి సరిత. హమాలి నాయకులు నగేష్., స్టోర్ హమలి నాయకులు కత్తుల యాదయ్య. పవర్లూమ్ నాయకులు గంజి నాగరాజు. మిరియాల శ్రీవాణి ఆశా యూనియన్ నాయకురాలు ఎర్ర సౌజన్య. వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

కదిలిన అధికార యంత్రాంగం

- నవతెలంగాణ కథనానికి స్పందన
- ధాన్యానికి మద్దతు ధర అందించాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతులు మిల్లు పాయింట్లకు వద్దకు తెస్తున్న ధాన్యానికి మద్దతు ధర అందించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రైస్ మిల్లర్లకు సూచించారు. నవ తెలంగాణ దినపత్రికలో గురువారం వచ్చిన మద్దతుకు మంగళమని కథనానికి అధికారులు స్పందించారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌తో కలిసి రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాల రైస్ మిల్లులో ధాన్యం ధరను తగ్గించి కొనుగోలు చేస్తున్నట్లుగా తరచుగా ఫిర్యాదులు వస్తున్నాయని మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిందే అని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం క్వాలిటీని బట్టి కొద్ది మేరకు తగ్గించవచ్చు కానీ 2000 యః2100 లాంటి ధరలు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైస్ మిల్లుల వద్ద అమ్మకానికి వచ్చిన ట్రాక్టర్లను క్రమ పద్ధతిలో ఉంచి కొనుగోలు చేయాలని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా సంబంధిత రైస్ మిల్లు వారే చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు హెచ్ఎంటి దాన్యం కొనుగోలు లో కొంతమంది మిల్లర్లు నిర్లక్ష్యంగా ఉన్నారని వారి తీరు మారకపోతే మిల్లులు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అన్ని రైస్ మిల్లులో అన్ని రకాల సన్నధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొంతమంది హెచ్ఎంటి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని ఇది సరికాదని అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేయకపోతే చర్యలు ఉంటాయని తెలిపారు. పట్టణ శివారులోని రైస్ మిల్లులో పది టన్నులకు 40 కిలోల తూకం తేడాలు ఉన్నాయని ఇకమీదట ఇలాంటి చర్యలకు పాల్పడితే వేపిడ్డి సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలిగించకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత రైస్ మిల్లర్లదే అని తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డిఎం హరీష్, తహసీల్దార్ హరిబాబు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి, బండారు కుశలయ్య జైని ప్రకాష్ రావు ,గుడిపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రూ.95 కోట్లతో దర్తి ఆబా యోజన పథకం అమలు



- సంబంధిత అధికారులు అంచనాలు ,ప్రణాళికలు సిద్ధం చేయాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

దర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం కింద నల్గొండ జిల్లాలో 95 కోట్ల రూపాయలతో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని దీనికోసం గిరిజన తండాలు, వెనుకబడిన గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు గాను కార్యాచరణ ప్రణాళికతో పాటు, అంచనాలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.దర్తి ఆబా యోజన పథకం కింద కల్పించే మౌలిక వసతుల విషయమై గురువారం పెద్దవూర, నందికొండ మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. దర్తి ఆభా యోజన కార్యక్రమాన్ని ప్రధానమంత్రి గత సంవత్సరం నవంబర్ 14 న ప్రారంభించారన్నారు. నల్గొండ జిల్లాలోని అన్ని చెంచు పెంటలు, గూడెంలలో సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ప్రత్యేకించి నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో తిరుమలగిరి సాగర్, పెద్దవూర, త్రిపురారం మండలాలలో గుర్తించిన 18 తాండాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు మండలాలలో గుర్తించిన 18 గ్రామాలలో తండాలలో తాగునీటి ట్యాంకులు లేని చోట సంపుల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని, అదేవిధంగా ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చే విధంగా ప్రతిపాదనలను రూపొందించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు .వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు సమర్పించాలని, కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గిరిజన తండాలలో మౌలిక వసతుల కల్పనకై అంచనాలను రూపొందించే నిమిత్తం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, దర్తి ఆబా యోజన కింద సుమారు 95 కోట్ల రూపాయల వ్యయంతో నల్గొండ జిల్లాలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు అందిన తర్వాత రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రాజ్ కుమార్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, మత్స్యశాఖ ఏడి చరిత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దఊర తహసిల్దార్ శ్రీనివాస్ , ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



శారీరక మానసిక వృద్ధిపై దృష్టి సారించాలి

నవ తెలంగాణ- నకిరేకల్

పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి మొదటి 1000 రోజులలో వేగంగా ఉంటుందని దీనిపై చిన్నారి తల్లిదండ్రులు దృష్టి సారించాలని వెలుగు సిసి కొండ మట్టయ్య గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని వల్లభాపురం గ్రామంలో మహిళా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి 1000 రోజులు అనగా గర్భధారణ కాలంతోపాటు బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల కాలం వరకు పోషకాహారం తీసుకోవాలన్నారు. ఈ కాలంలో మంచి ఆరోగ్యం, సరైన పోషణ, ఒత్తిడి లేని వాతావరణం కల్పించినట్లయితే పిల్లలు పూర్తి అభివృద్ధి సామర్థ్యాన్ని గ్రహించడంలో ముందుంటారన్నారు. ఈ కాలంలో తల్లి, బిడ్డలకు సరైన పోషణ, సంరక్షణ, మద్దతు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తండ పద్మ సంఘ బంధం అధ్యక్షురాలు సరిత, వివోఏ స్రవంతి, ఆయా మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలి



నవ తెలంగాణ -క్లాక్ టవర్

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం ,పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం దగ్గర ప్లే కార్డులతో గ్యాస్ సిలిండర్ పక్కనపెట్టి కట్టెల పొయ్యి పై వంట చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే సామాన్యులకు ఉపాధి అవకాశాలు లేక వస్తున్న కొద్దిపాటి వేతనాలు ఏమాత్రం సరిపోక పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను భరించలేని ఈ పరిస్థితుల్లో గ్యాస్ కు 50 రూపాయలు పెంచి పేదలపై భారాలు మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను, గ్యాస్ పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కమిటీ సభ్యులు యం డి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి మండల కార్యదర్శి నలపరాజు సైదులు ,నల్లగొండ పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ , కోట్ల అశోక్ రెడ్డి, గంజి నాగరాజు, గాదేనరసింహ, పాక లింగయ్య, గుండాల నరేష్ ,పాలాది కార్తీక్ సలివోజు సైదాచారి, భూతం అరుణ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ బొల్లు రవీంద్ర కుమార్, కునుకుంట్ల ఉమారాణి, సీత వెంకటయ్య ,ఆవుల గిరి, కత్తుల యాదయ్య,జేరిపోతుల సైదులు పాల్గొన్నారు.

11వ వార్డులో..



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో మహిళా కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంటనే పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ ఉపాధ్యక్షురాలు మొగిలిపాలెపు ఇందిరా, 11వ వార్డు కమిటీ అధ్యక్షురాలు గడిగల కళ్యాణి, కార్యదర్శి దూదిమెట్ల లింగమ్మ సభ్యులు గడిగల సత్యమ్మ ,వెంకటమ్మ, నిర్మల ,కవిత ,ప్రమీల, జ్యోతి, లింగమ్మ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం ప్రజా



వ్యతిరేకమైన గ్యాస్ ధర పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని ఆలగడప గ్రామం లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో చమురు ధరలు తగ్గితే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గుతాయని కానీ భారతదేశంలో భిన్నంగా ధరలను పెంచుతున్నారని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్టెం చంద్రయ్య, శాఖ కార్యదర్శి పట్టేటి వెంకటయ్య, నాయకులు బాచాబోయిన పాపయ్య, సైదులు, నారాయణ, శ్రీను, కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చండూరు : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం(చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో గ్యాస్ బండతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం వలన పేద, మధ్యతరగతి ప్రజల పైన భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య కే, నరసింహ, గౌసియా బేగం, నాయకులు బల్లెం స్వామి, ఈరటి వెంకటయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లగంటి లింగస్వామి, అలివేలు, చంద్రమ్మ, రవమ్మ, రమేష్,ఇర్గి



యాదయ్య, గండూరి వెంకన్న, పాల్గొన్నారు.



మిర్యాలగూడ రూరల్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని భాగ్యనగర్‌కాలని 13వవార్డులో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో గురువారం గ్యాస్ సిలిండర్లతో మహిళలు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తానని చెప్తూ మరొకవైపు సిలిండర్ల ధరలను పెంచడం వలన మహిళలు సిలిండర్లపై వంటలు చేసే పరిస్థితి లేదని కట్టెల పొయ్యిపై వంటలు చేసే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జానకి, సంధ్య, శాంతి, అరుణ, సుగుణమ్మ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల, వెలిశాల, బండ్లపల్లి గ్రామాలలో మరియు తిరుమలగిరి పట్టణ కేంద్రంలో గురువారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. వరి ధాన్యం క్వింటాలకు ఏ గ్రేడ్ రకానికి రూ. 2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర లభిస్తుంది అన్నారు. కావున రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరిప్రసాద్, సీఈఓ విజయకృష్ణారెడ్డి, గ్రామ నాయకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్టపై కంప చెట్లను తొలగిస్తాం

- మున్సిపల్ కమిషనర్ రమాదేవి

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ చెరువు కట్టపై ఉన్న కంపచెట్లను తొలగించి ఉదయాన్నే వ్యాయామం చేసే వారికి ఇబ్బందులు లేకుండా చూస్తామని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి తెలిపారు. గురువారం చెరువు కట్టపై కంప చెట్లు మొలిచి ఇబ్బందిగా మారడంతో ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావులు కమిషనర్ రమాదేవి దృష్టికి తీసుకువెళ్లడంతో వెళ్లి పరిశీలించారు. కోదాడ బాయ్స్ హైస్కూల్ నందు విద్యార్థులకు ఉదయం తెల్లవారుజామునే పాఠశాల ప్రారంభిస్తున్నందున వ్యాయామం చేసేందుకు ఎక్కడ కూడా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాయామం చేసే వారికి కోదాడ చెరువు కట్ట ఎంతో ఆహ్లాద భరితంగా ఉంటుందని ఉదయాన్నే సూర్యరష్మితో పాటు చెరువు అందాలకు వాకింగ్, సైక్లింగ్ చేసే వారికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రమాదేవి వీలైనంత తొందరగా మున్సిపల్ సిబ్బందితో పిచ్చి చెట్లు, కంపచెట్లను తొలగించి చెరువు కట్టను శుభ్రం చేసి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.

డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పోలీస్ శాఖ

- ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ప్రతి బుధవారం ప్రజా భరోసా
- డీఎస్పీ కె.పార్థసారధి

నవతెలంగాణ-తుంగతుర్తి

... చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, సైబర్ నేరాలు,బెట్టింగ్ యాప్ లపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని సూర్యాపేట డీఎస్పీ కె.పార్థసారథి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని రామాలయం ముందు నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ మేరకు ప్రజలు పోలీసులతో మమేకమై ఉండేందుకే పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సైబర్ క్రైమ్ డ్రగ్స్ గంజాయి హత్యలు దోపిడీలకు పాల్పడకుండా సమస్యలు సృష్టించే వారిలో మార్పు తీసుకురావడం సమస్యలను



గుర్తించి పరిష్కరించడం శాంతియుత వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం మండలంలోని ఏదో ఒక గ్రామంలో నిర్వహిస్తూ పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని,వీటి వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. యువత ఎక్కువ మంది మత్తు పానీయాలకు,మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు వదులుకుంటున్నారని,కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని,అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి ఉద్యోగంలో స్థిరపడాలని సూచించారు.పోలీసులు ప్రజల భద్రత,రక్షణ కోసం పని చేస్తారని,పోలీసుల సేవలను ప్రజలు సద్వినియం చేసుకోవాలని సూచించారు.భగవంతుడు అన్ని వేళలో రాడు,పోలీసు రూపంలో వస్తాడు,ఒకరి కన్నీరు తుడవాలి తప్ప,మన వల్ల ఒకరి కన్నీటి బాధకు కారణం కాకూడదు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై క్రాంతి కుమార్,స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనసూర్యమ్మ మృతి బాధాకరం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు

నవతెలంగాణ-మునగాల



సీపీఐ(ఎం) నాయకులు నరసింహులగూడెం గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి మాతృమూర్తి జూలకంటి అనసూర్యమ్మ మరణం చాలా బాధాకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. గురువారం అనారోగ్యంతో మృతి చెందిన అనసూర్యమ్మ భౌతికకాయంపై పూల మాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. పార్టీ సానుభూ తిపరురాలుగా గ్రామం లో పనిచేస్తూ పార్టీకి బాసటగా ఆమె నిలబడిందన్నారు. అనసూయమ్మ మృతికి పార్టీ జిల్లా కమిటీ తరపున సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. భౌతికాయం సందర్శించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, పార్టీజిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, వెంకటాద్రి, సోమపంగు నరసయ్య, తుమ్మల సతీష్, గ్రామశాఖ కార్యదర్శిలు మారం వెంకటరెడ్డి, మొగిలి చర్ల సీతారాములు, నందిపాటి శేఖర్ నాయకులు పిడమర్తి అబ్రహం, ఉయ్యాల కొండయ్య, జూల కంటి కరుణాకర్ రెడ్డి, బొంత రవీందర్ రెడ్డి, కోడి సత్యనారాయణ, ఎలుగురీ వెంకన్న, మొగిలిచర్ల రమేష్, సోమపంగు గురవయ్య సోమపంగు ఈదయ్య సోమపంగు ర మేష్,నందిపాటి లింగయ్య, పోకల వెంకన్న, మొగిలిచర్ల బిక్షం పాల్గొన్నారు.

జీతం కోసం పాఠశాల ముందు బైఠాయించిన ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-సూర్యాపేట

రెండు నెలల జీతం ఇవ్వాలని కోరుతూ గురువారం స్థానిక ఎస్ఎల్ కే పాఠశాల ముందు ఉపాధ్యాయుడు బైఠాయించి నిరసన వ్యక్తం చేశాడు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు నల్ల ఆదిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పోలుమల్లకి చెందిన తాను ఇంగ్లీష్ బోధించేందుకు జూన్ లో పాఠశాల లో జాయిన్ అయ్యనని పేర్కొన్నాడు. అప్పటి నుండి అడపాదడపగా జీతం ఇస్తున్నారని చెప్పాడు. కుటుంబం గడవడానికి ఇబ్బందిగా ఉండడంతో తాను మార్చి 24 న స్కూల్ కి వెళ్లడం మానేసి జీవనోపాధి కోసం కూలికి,సుతారి పనికి వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నాడు.కాగా ఫిబ్రవరి,మార్చి 24 వరకు సుమారు 18 వేలు జీతం రావాలన్నాడు.జీతం కోసం పాఠశాలకు రావడంతో మేనేజ్మెంట్ అందుబాటులో లేదని దీంతో పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేయడం



జరిగిందని తెలిపాడు. పూట గడవని పరిస్థితి ఉందని ఎంత బ్రతిమలాడినా ఈనెల 17న మొత్తం జీతం ఇస్తానని మేనేజ్మెంట్ పేర్కొన్నదని ఆదిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశాడు. అధికారులు పట్టించుకొని జీతం ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

'గ్రామపంచాయతీలో అవకతవకలు'

నవతెలంగాణ-చిలుకూరు



బేతవోలు గ్రామపంచాయతీ పరిధిలో అవకతవకలు జరిగాయని మాజీ సర్పంచ్ వట్టికూటి నాగయ్య ఆరోపించారు. గురువారం ఎంపీడీవో గిరి బాబుకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేతవోలు గ్రామపంచాయతీ పరిధిలోని ఓనర్ షిప్ సర్టిఫికెట్ కొరకు 7 లక్షల రూపాయలు, పంచాయతీ పరిధిలోని15 ఫైనాన్స్ నిధులు 4 లక్షలు మంజూరైన నెల రోజులలోనే డ్రా చేసుకున్నారు. గ్రామంలోని అక్కమ్మ అనే మహిళ చనిపోవడంతో తప్పుడు మరణ ధ్రువ పత్రం ఇచ్చారని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. విషయంపై మండల ఎంపీడీవోను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంపై పైస్థాయి అధికారులకు తెలియజేసి విచారణ చేపట్టి విచారణలో తేలితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నెమ్మది సైదాబాబు, బెల్లంకొండ వీరయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను వెంటనే ఇవ్వాలి: ఎంపీడీఓ

నవతెలంగాణ-మునగాల

రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ యొక్కదరఖాస్తులను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులు ఆన్లైన్లో నమోదు చేసుకున్న వివరాలతో పాటు జిరాక్స్ కాపీలను ఆధార్ కార్డు ఆదాయ ధ్రువీకరణ లేదా రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం ఫోటో, విక లాంగులైనట్లయితే సదరం సర్టిఫి కెట్ వ్యవసాయ ఆధార లోను కైతే భూమి పట్టాదారు పాస్ పుస్తకం విద్యా అర్హతలు సర్టిఫికెట్లు జతచేసి ఇవ్వాలని తెలియజేశారు. ఆన్లైన్లో నమోదు చేసుకున్న దరఖాస్తులు ఇవ్వనివారు వెంటనే కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 1727 మంది ఆన్లైన్లో దరఖాస్తు దరఖాస్తు చేసుకోగా, మండల పరిషత్ కార్యాలయంలో 529 దరఖాస్తులు మాత్రమే సమర్పించారని కావున మిగతా వారు తక్షణమే తమ యొక్క దర ఖాస్తులను ఆఫీసులో అందజే యాలని, ఈనెల14న చివరి రోజు కావున లబ్ధిదారులు గడువు తేదీలోగా ఆన్లైన్ చేసుకోవాలని తెలిపారు.

ఎంపీఓ శ్రీనివాస్ సేవలు మరులేనివి

నవతెలంగాణ-మునగాల



విధుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పని చేసిన ఎంపిఓ దారా శ్రీనివాస్ సేవలు మరువలేనివని అని ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్ అన్నారు. గురువారం ఎంపిఓ దారా శ్రీనివాస్ దశదిన కర్మకు వలిగొండ ఆంజ నేయులుతో కలిసి శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి పట్ల మరింత అంకితభావంతో శ్రీనివా స్ పనిచేశారని కొనియాడారు. విధి నిర్వహణలో శ్రీనివాస్ గుండె పోటు మరణించటం చాలా బా ధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే అకస్మిక మృతి తమకు ఎంతో బాధ కలిగించిందన్నారు. వారి కుంటుంబా నికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల తాహసీ ల్దారు వలిగొండ ఆంజనేయులు, ఆర్ఐ నారపరాజు రామారావు, మండల ప్రజా పరిషత్ కార్యాల య సిబ్బంది, పలువురు పంచా యితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్ర

- వికలాంగుల కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ ముత్తినేని వీరయ్య

నవతెలంగాణ-కోదాడటౌన్

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు రెండు నియోజకవర్గాల సమన్వయకర్తగా కోదాడ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావుతో కలిసి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను నెరవేర్చిందని ముఖ్యంగా మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశ పెట్టడం



జరిగిందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని గత పది ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించి లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి తిరిగి బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అరాచకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, గంధం యాదగిరి, షాబుద్దీన్, కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, మదర్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, బాబా, లక్ష్మీనారాయణ, నిరంజన్, సైదిబాబు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవి షాపింగ్ మహల్ తృతీయ వార్షికోత్సవ సంబరాలు



- సకుటుంబ వస్త్ర ప్రపంచం- పెండ్లిపట్టు చీరల ప్రత్యేక నిలయం
- శ్రీ వాసవి షాపింగ్ మహల్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో శ్రీ వాసవి షాపింగ్ మహల్ ప్రారంభించి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా



ప్రొప్రైటర్ గుండా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవ మహా సంబరాలు జరుపుతున్నారు. ఈ సంబరాల్లో భాగంగా గురువారం యజమాని గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ సున్నితమైన నాణ్యమైన అందుబాటు ధరలతో, అందరి అభిమానాలతో వస్త్ర వ్యాపారంలో ఏళ్ల తరబడి అనుభవం కలిగి తిరుమలగిరి పరిసర గ్రామాల వారికి అందుబాటు ధరల్లో అభిమానంగా ఆప్యాయంగా హోల్‌సెల్ ధరల్లో నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్న శ్రీ వాసవి షాపింగ్ మాల్ కొనుగోలుదాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తృతీయ వార్షికోత్సవం సందర్భంగా కొనుగోలుదారులకు బంపర్ ఆఫర్స్ అందిస్తున్నట్టు తెలిపారు. ప్రతి రూ.2500 కొనుగోలు పై ఒక లేడీస్ హ్యాండ్ బ్యాగ్ ఫ్రీ, ప్రతి 5 వేల రూపాయల కొనుగోలుపై ఒక చిన్న ట్రాలీ బ్యాగ్ ఫ్రీ, ప్రతి 10,000 రూపాయల కొనుగోలుపై ఒక పెద్ద ట్రాలీ బ్యాగ్ ఫ్రీ, ప్రతి రూ.15 వేల కొనుగోలు పై ఒక రైస్ కుక్కర్ ఫ్రీ, ప్రతి రూ. 20 వేల కొనుగోలుపై, ఒక మిక్సీ ఫ్రీ, ప్రతి 30 వేల రూపాయల కొనుగోలుపై ఒక డ్రెస్సింగ్ టేబుల్ ఫ్రీ ఉంటుందని, అది కాకుండా మిగతా అన్ని కొనుగోళ్లపై 50శాతం డిస్కౌంట్ ఉంటుందని, ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే ఉంటు oదని, కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలి

నవతెలంగాణ-చింతలపాలెం

రాజీవ్ యువ వికాసం స్కీం ధరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలని ఎంపిడిఓ జగదీష్ కుమార్ విలేకరులతో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం స్కీం ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మీ యొక్క దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయం నందు సంబంధిత ధ్రువపత్రాలు జతపరచుచూ ఇవ్వగలరని, ఒకవేళ అనివార్య కారణాల వలన ఎవరివి అయినా ఒబిఎమ్ఎమ్ఎస్ సైట్ లో ఆన్లైన్ కాకపోతే అటువంటి వాటిని ఆఫ్లైన్లో సంబంధిత ధ్రువపత్రాలు జతపరచి మండల పరిషత్ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోగలరు కోరారు.

అప్పమ్మ మృతి పార్టీకి తీరని లోటు



నవతెలంగాణ-చిలుకూరు

నారసాని అప్పమ్మ మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో నారసాని అప్పమ్మ(98) మృతి చెందిన సందర్భంగా ఆమె భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి ఎనలేని సేవలు అందించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. అటువంటి వ్యక్తి మృతి చెందడం పార్టీకి కార్యకర్తలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మిట్టగనుపుల ముత్యాలు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు, సోమ పంగు జానయ్య, మహబూబ్ అలీ, పోసనబోయిన హుస్సేన్, జంపాల స్వరాజ్యం, ఆరే రామకృష్ణారెడ్డి, దోసపాటి బిక్షం, బత్తిని వెంకటయ్య, పిల్లి వీరమల్లు, లింగయ్య, అమర బోయిన కిరణ్, తురక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు వంట పాత్రల సరఫరా



నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం తిరుమలగిరి మండలంలోని 21 ప్రభుత్వ పాఠశాలలకి విద్యార్థుల సంఖ్యా ప్రకారం మధ్యాహ్న భోజన వంట పాత్రలు సరఫరా అయినాయని మండల విద్యాధికారి ఐ. శాంతయ్య తెలిపారు. ఇట్టి వంటపాత్రలు కేటాయించబడిన పాఠశాలలకి పాఠశాల ఆవరణలోకి వెళ్లి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కసిరెడ్డి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

మైనారిటీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



మైనారిటీలకు కేంద్ర,రెండు రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల సువార్త చర్చ్ కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ అన్నారు.గురువారం స్థానిక శాంతి నగర్ లో బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాస్టర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనారిటీలపై రాను రాను మతపరమైన దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ భారతదేశం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, హుజూర్నగర్ నియోజకవర్గ గౌరవ సలహాదారులు రెవ ఉటుకూరి రాజు,పాస్టర్ సి. హెచ్. కిరణ్ కుమార్, రెవ. పంది మార్క్, బోడ లూకా, డి. జాన్ ప్రకాష్, చింత మనిషే, పి. వి. బోయాజ్, పాస్టర్ కొండేటి లాజర్, యం. రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో రక్తహీనత నివారణ



నవతెలంగాణ-సూర్యాపేట

సరైన పోషకాహారం ఉంటే రక్తహీనతను నివారించవచ్చని అంబేద్కర్ నగర్ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ రమ్య అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆకుకూరలు, పాలు అధికంగా తీసుకోవాలని, సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పోషకాహార విలువలతో కూడినటువంటి ఆహారాలను అందించడంలో ముందుందని పేర్కొన్నారు. ఆరోగ్యమైన సమాజం నిర్మించడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఆరోగ్యవంతమైనటువంటి వార్డుగా నిర్మించడంలో తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.ఉన్న రక్తం శాతం ని బట్టి మనం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు.అనంతరం కిశోర బాలికలకు రక్త పరీక్ష చేయించారు.తల్లులతో ఫుడ్ డెమోన్స్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మిగడ్డ సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ నగిత, అంగన్వాడీ టీచర్ స్వర్ణ, జ్యోతి, వినోద తదితరులు పాల్గొన్నారు.

వ్యకాస జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హుజూర్ నగర్



ఈనెల 12న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు అనుబంధం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. హుజూర్ నగర్లో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. ఎలాంటి జీవన ఆధారం లేని వ్యవసాయ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని కనీసం సంవత్సరానికి రెండు వందల రోజుల పని కల్పించాలని కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయల వేతనం అందించాలని ఉపాధి కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు అన్నారు. 12వ తేదీ జరుగుతున్న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఈ మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య సపీఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి హాజర వుతున్నారని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ హుజూర్ నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రమేష్, రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జడ వెంకన్న, రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల రమేష్, మామిడి నరసయ్య, మామిడి వెంకయ్య జక్కుల రమణ పాల్గొన్నారు.

వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ-చింతలపాలెం

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గ్యాస్ బండపై పెంచిన 50 రూపాయలని వెంటనే ఉపసంహ రించుకోవాలని మేళ్లచెరువు, చింత లపాలెం మండల కేంద్రాలలో సీపీ ఐ(ఎం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులువట్టేపు సైదులు అన్నారు. ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), ప్రజా సంఘాల మండల నాయకులు సుందర మౌలేస్వర రెడ్డి, గుండు సైదులు, బద్దుల సైదులు, పాలెల్లి వెంకటేశ్వర్లు, మేడిపల్లి, పుల్లయ్య పాల్గొన్నారు.



గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి: సీపీఐ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని మండల కేంద్రలో నిరసన వ్యక్తం చేశారని సీపీఐ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలకు వెంటనే తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేశారన్నారు. ధరలను వెంటనే తగ్గించాలని లేనియెడల సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు, చిత్తులూరి వీరబాబు, భీమ్ శెట్టి సత్యం, తాళ్లూరి సత్యం, గంధం కొండలు, గొంగరెడ్డి వెంకటరెడ్డి, తన్నీరు శివ, రాకేష్, రమేష్ నాగిరెడ్డి, కొండలు శ్రీనివాస్ రెడ్డి, మహిళా సంఘం నాయకురాలు హైమావతి, సీతమ్మ, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
3
శుక్రవారం | ఏప్రిల్ 11, 2025 | www.navatelangana.com

ఫూలే జయంతి ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్



నవతెలంగాణ-భువనగిరి

మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్, బిసి సంక్షేమ అధికారులను ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకల ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు , మున్సిపల్ చాలా రెడ్డికమిషనర్, బీసీ సంక్షేమ అధికారి తో కలిసి పరిశీలించారు. భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం, బీసీ సంక్షేమాధికారి యాదయ్య, మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, జయంతి వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, బిసి నాయకులు చిన్నగారి కృష్ణ, తాడూరి అంజయ్య పాల్గొన్నారు.

రీడింగ్ హాళ్లను సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని గ్రంథాలయ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాత జిల్లా కేంద్ర గ్రంథాలయము సింగన్నగూడెం హౌసింగ్ బోర్డ్ కాలనీలలో ఉన్న పబ్లిక్ రీడింగ్ వాళ్లకు పట్టణంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సందర్శించారు. అక్కడ ఉన్న సమస్యలను వార్డు సభ్యులతో అడిగి తెలుసుకొని అక్కడున్న సమస్యలను వెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుధీర్ గారు మరియు భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్,10వ వార్డ్ అధ్యక్షులు మహమ్మద్ అమానతుల్లా, అరాల రాజశేఖర్ రెడ్డి, సర్వేశం, పిన్నింటి బలరాం రెడ్డి, కవిత రాజు, పాలడుగు శేఖర్ రామ్ రెడ్డి పాల్గొన్నారు.

పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలో బహార్ పేట్ 26వ వార్డు, సింగన్నగూడెం 9వ వార్డులో ప్రజలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మధ్యతరగతి ప్రజలపై గ్యాస్ రూ50 పెంచడం నిత్యవసర వస్తువుల ధరలపై పన్నులు వేస్తూ వ్యాపారాలు ధరలు పెంచడం పెనుబారం పడుతుందన్నారు. పనులు లేక ఓ పక్క ఇబ్బంది పడుతుంటే ఒకటి తర్వాత ఒకటి ధరలు పెంచుతూ సామాన్య లపై తడిసి మోపెడవుతుందన్నారు. కార్పొరేట్లకు వాళ్లకు మాఫీ చేస్తూ ప్రజలకు మాత్రం ధరలపై ధరలు పెంచి పేద ప్రజలను నడ్డి విడుస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఎన్నికల ముందు ధరలు తగ్గించి గద్దె ఎక్కిన తర్వాత కేంద్ర ప్రభుత్వం బీజేపీ ప్రజలను మోసం చేయడమే తక్షణమే ఉపసహరించుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బహార్ పేట శాఖ కార్యదర్శి దండు గిరి సీనియర్ చింతల సత్యనారాయణ, మన్నె రాజు, మన్నె లలిత, లక్ష్మీ



రాణి, జంగమ్మ, మంగ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి: ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఇందిరమ్మ కాలనీలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ప్రతి కుటుంబం రోజువారి వంట అవసరాలకు గ్యాస్ పై ఆధార పడుతుందని ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 400 ఉన్న గ్యాస్ ధరలను దాదాపు రూ. 1100 వరకు పెంచి ఎన్నికల సమయంలోరూ.100 తగ్గించి మళ్లీ ఇప్పుడు 50 రూపాయలు పెంచడం సరికాదని అన్నారు. బీజెపి ప్రజా వ్యతిరేక విధానాల కు పాల్పడుతూ నిత్యవసర ధరలను పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ నిరుపేదలపై రోజురోజుకీ భారాలు మోపుతూ భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. పెంచిన నిత్యవసర ధరలు పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ ధరలను తగ్గించకపోతే ఐద్వా



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి ,పట్టణ నాయకులు గౌటి మంగమ్మ సైదమ్మ ,కడబోయిన లక్ష్మీబాయి, బండారు లక్ష్మి బొమ్మారం యశోద, బట్టు కృష్ణవేణి, షమీం, రేష్మ బేగం, ఆస్వియ, మైలారం మంజుల, సమీరా పాల్గొన్నారు.

చౌటుప్పల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై పెట్రోల్, గ్యాస్ గుదిబండ మోపిందని చౌటుప్పల్ మున్సిపల్ సీపీఐ(ఎం) కార్యదర్శి గోశిక కరుణాకర్ విమర్శించారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు, వంటగ్యాస్‌పై రూ.50 పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినా దేశంలో పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల్లో వంటగ్యాస్ ధర 130శాతం, పెట్రోల్ 74శాతం పెరిగిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.డి.పాషా,



నాయకులు బోయ యాదయ్య, భావండ్లపల్లి స్వామి, పెంటయ్య, శ్రీను, మల్లేశ్, రమేశ్ పాల్గొన్నారు.

మోటకొండూరు: పెంచిన గ్యాస్ సిలిండర్ దరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం మోటకొండూరు మండల కేంద్రంలో పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు విలేకరులతో మాట్లాడుతూ నిరుపేద మధ్యతరగతి ప్రజలపై పెనుబారాలు మోపుతూ ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందని పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయని ప్రజలు కొనలేని తినలేని పరిస్థితిలో ఉన్నారని ధరల భారం మోపుతున్న బిజెపి ప్రభుత్వం విధానాలను ప్రజలంతా ముక్తకంఠంతో ఏకమై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు.

ఆలేరుటౌను: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ,డీజిల్ ,పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం పెంచిన ధరలను నిరసిస్తూ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మి నారాయణ అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం సభ్యుల అత్యవసర సమావేశం నిర్వహించి మాట్లాడారు. దరల పెరుగుదలతో ప్రజలపై మోయలేని భారము పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ధరల నియంత్రణ కొరకు భవిష్యత్ పోరాట కార్యాచరణ చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు గ్యార భాస్కర్, మేకల బాలరాజ్ ,సిద్ధులు ,బండ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలన్నింటినీ అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం భూదాన్ పోచంపల్లి సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి హాజరై మాట్లాడారు. అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్తున్నా ఇంకా రేషన్ కార్డులు లేని వాళ్ళు లక్షల మంది రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నారని మరి వారందరికీ ఎందుకు సన్న బియ్యం అందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు కొందరికి అందడం కొందరికి అందకపోవడం చాలా దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హత ఉండి రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంకా పెన్షన్లు రాని వారికి కూడా అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోచంపల్లి ప్రాంతం మూసీ జల కాలుష్యంతో అనేక రకాలైన జబ్బుల పాలౌతున్నారన్నారు. జలకాలుష్యాన్ని అరికట్టడానికి ఎస్‌టిపి ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, సామ జంగారెడ్డి, కోట అశోక్ పాల్గొన్నారు.

పోషణ పక్షం పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



జిల్లాలో పోషణ పక్షంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ హనుమంత రావు రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డితో కలిసి పోషణ పక్షం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం ఏప్రిల్ 8వ తేదీ నుండి ఏప్రిల్ 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందనీ, షెడ్యూలు ప్రకారం రోజు వారి కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించాలని , కార్యక్రమాల ఫొటోస్ డాష్ బోర్డు లో అప్లోడ్ చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిలా సంక్షేమ అధికారి నరసింహ రావు , జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్ ,డిపిఓ సునంద, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ యాదయ్య , డిపిఆర్ఓ అరుంధతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులు , పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

విమల రణదీవేను ఆదర్శంగా తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి



కార్మిక కార్మిక ఉద్యమ నేత విమల రణదీవేని కార్మిక వర్గం ఆదర్శంగా తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. విమల రణదీవే 84వ జయంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో భువనగిరిలోని జగదేపూర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ విమల రణదీవే గారు మధ్యతరగతి కుటుంబంలో జన్మించి కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసినదని అన్ని రంగాల్లో పనిచేస్తున్న మహిళ కార్మికులకు ఉద్యోగులకు చట్టాలు కావాలని మహిళా ఉద్యోగ కార్మికుల ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించిందన్నారు. కానీ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని మహిళా కార్మికుల పై అనేక రకాలైన వేధింపులు దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని విమల రణదీవే గారి ఆదర్శంగా తీసుకొని నేటి కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు రామచందర్, ఐలేషు, ధర్మయ్య, ఎల్లయ్య, లక్ష్మీ, భవాని పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో గురు వారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్, కాంగ్రెస్ సేవాదల్ మండల అధ్యక్షుడు సైదాపురం సురేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులలైన అంగడి యాదమ్మ, సల్లూరి మల్లయ్య గార్లకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంపద సృష్టించి పేదలకు పంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సైదాపురం శాంతమ్మ, బుగ్గ నవీన్, మాజీ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, వట్టెపు శ్రీశైలం, కారె రమేష్, బొడ నరేష్, సిరిగిరి స్వామి, సిరిగిరి సారయ్య, బోడ శ్రీకాంత్, బుగ్గ మహేందర్, సుదగాని నవీన్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం కోకా కోలా కంపెనీ ఆధ్వర్యంలో రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. మహిళా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యాప్తంగా వివిధ కళాశాలలకు చెందిన 79 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియ నాలుగు దశల్లో ఉంటుందన్నారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ మహిళా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య అనుసంధానానికి బలపరిచే కార్యక్రమంగా ఇది నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

'హోమియోపతి వైద్యాన్ని మరింత విస్తృతం చేయాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

హెూమియోపతి వైద్యాన్ని రాష్ట్రంలో మరింత విస్తృతం చేయాలని తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. గురువారం ప్రపంచ హెూమియో దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2025 ప్రపంచ హోమియో దినోత్సవం యొక్క ఇతివృత్తం అధ్యాయం, అధ్యాపన, అనుసంధానం అంటే విద్యాసాధన,పరిశోధన అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 4కోట్ల ప్రజలకు చేరువయ్యే దిశగా హెూమియోపతి వైద్యులు పనిచేయాలనీ, ఇటువంటి వైద్యం పైన తెలంగాణ ప్రభుత్వం దృష్టిసరించి ప్రతి పీహెచ్సి సెంటర్ హెూమియో విభాగన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు.

భారత సైన్యంలో నియామకం గడువు పెంపు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు భారత సైన్యంలో చేరుటకు ఆన్లైన్ కామెన్ ఎంట్రెన్స్ టెస్ట్ దరఖాస్తు గడువును ఏప్రిల్ 25 వ తేదీ వరకు పొడగించినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి గురువారం ప్రకటనలో తెలిపారు. భారత సైన్యంలో అన్ని కేటగిరీలలో జూనియర్ కమిషన్ ఆఫీసర్లు, ఇతర హోదాల నియామకం కోసం వెలువరించిన ఆన్లైన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ దరఖాస్తు గడువు ఏప్రిల్ 25 వరకు పొడిగించినందున అర్హత , ఆసక్తి గల యాదాద్రి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు తమ విద్యార్హత సర్టిఫికెట్స్ తో ఆన్లైన్ లో www.joinindianarmy.nic దరఖాస్తులు చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

27న మెడికల్ షాపుల యజమానుల నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 27న భువనగిరిలో నిర్వహించనున్న యాదాద్రి భువనగిరి జిల్లా మెడికల్ షాపుల యజమానుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపికచేయనున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చిరందాసు ధనుంజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 6 నుండి 12 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. నామినేషన్ వేసే వారు 2025-28 సభ్యత్వ రశీదును జతచేయాల్సి ఉంటుందన్నారు. షాపుకు డ్రగ్ ఇన్స్ పెక్టర్ జారీచేసిన లైసెన్సు జిరాక్సు కాపీని జతచేయాలన్నారు. పూర్తి వివరాల కోసం 9440108017, 9848242921, 9248077401 నెంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టర్

హైదరాబాద్ మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీదర్ బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు పోలీసు అధికారులతో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. కాగా ఆయన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రూ.30 లక్షల విరాళం అందజేసినట్టు తెలిపారు.



దేవాలయ భూమి పూజలో ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి అక్క మహంకాళి దేవాలయ భూమి పూజ మహెూత్సవములో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కురుమ కులస్తులు డోళ్ల చాప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ కురుమ కులస్తులందరూ ఐక్యంగా ఉండాలని, నెల్లుట్లలో ఇంత అంగరంగ వైభోపేతంగా బీరప్ప స్వామి గుడిని నిర్మాణం చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు, కురుమ కులస్తులు విద్య రంగంలో రాజకీయ రంగంలో ముందుండాలని కోరారు, కురుమ కులస్తులకు ఎక్కడ ఇబ్బంది ఉన్నా నేను అండగా ఉంటానన్నారు. అనంతరం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఎంబీఏ విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎస్సార్ కళాశాల విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ఎంబీఏ ఫస్టియర్ మొదటి సంవత్సరం చదువుతున్న నిరుపేద విద్యార్థి వరంగల్ ఎనుమాముల ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన, ఎటుకల ఐశ్వర్యకి, ఉమ్మడి నల్లగొండ ,వరంగల్, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హైదరాబాదులో కార్యాలయం వద్ద, తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కమిటీ చైర్మన్ సుధగాని హరిశంకర్ గౌడ్ చేతుల మీదుగా లాప్టాప్ అందజేశారు. తండ్రి మరణంతో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న నీరు పేద విద్యార్థి ఐశ్వర్య తన తల్లితో కలిసి తీన్మార్ మల్లన్నని సంప్రదించడంతో ఉన్నత చదువులు చదివేందుకై ఆయన ఆర్థికంగా కూడ సహాయం అందజేశారు.

జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమం

నవతెలంగాణ-రాజపేట

మండలంలో కొత్తజాల జాల బూరుగుపల్లి గ్రామాలలో జైబాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, నియోజకవర్గ, బాలరాజు గౌడ్, గౌర భిక్కులు ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, మండలంలోని రెవెన్యూ సమస్యల వివరాలను తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, నాయబ్ తహసిల్దార్ షేరి వెంకటేశ్వర్లు రెడ్డి, ఆర్ఐ నరసింహులు ద్వారా అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు ఇచ్చారు. కార్యాలయంలో గైర్హాజరుగా ఉన్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 515 కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు, అందులో భాగంగా రాజపేట మండలంలో 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు త్వరలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వివరించారు. సర్వర్ లో సమస్యలు కారణంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆలస్యంగా జరుగుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి వచ్చింది.

ప్రజల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లేకుండా , ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ధరణిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే



చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం వచ్చిన అప్లికేషన్‌లను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంట వెంటనే పరిష్కరించి ప్రజలకు అందించాలన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన ఎంక్వయిరీ చేసి దరఖాస్తుదారులకు అందించే విధంగా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసి అర్హులైన లబ్ధి దారులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ కి ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం ఈ నెల 14 వ తేదిన గడువు ముగియునందున్న ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధిపొందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ దేశ్యా నాయక్, సంబంధిత అధికారులకు పాల్గొన్నారు.

లబ్ధిదారులందరికీ భూమి అప్పగించాలి



- తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామం సర్వేనెం.284లో ఇండ్ల స్థలాల కోసం గతంలో పట్టాల్సిన లబ్ధిదారులందరికీ ప్లాట్లు అప్పగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి, సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు డిమాండ్ చేశారు.గురువారం తాసిల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో లబ్ధిదారులు నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. పుట్టపాక గ్రామంలోని 60 మంది పేదలకు 3 సెంట్లు చొప్పున 20 ఏళ్ల కిందట పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారులు పట్టాదారు పేరు తొలగించలేదన్నారు. దీంతో పట్టాదారు నిరుపేద లబ్ధిదారులను ప్లాట్‌లోకి రాకుండా కబ్జా చేశారన్నారు. అనేక పోరాటాల ఫలితంగా ఇటీవలే అధికారులు పట్టాదారు పేరు తొలగించారన్నారు. లబ్ధిదారులైన పేదలు తమ ఇంటి స్థలం చుట్టూ కడేలను నాటుకుంటుండగా అధికార పార్టీ నాయకుల అండతో రెవెన్యూ అధికారులు, పోలీసులు హద్దురాలను ధ్వంసం చేయడం సరికాదన్నారు. పోలీసు, రెవెన్యూ అధికారుల చర్య దుర్మార్గం, సిగ్గుచేటు అన్నారు. పట్టాదారు పేరు తొలగించకుండా అధికారుల తప్పిదం, నిర్లక్ష్యం వల్ల పేదలు ఇంతకాలం ఇండ్ల స్థలాలకు నోచుకోలేదన్నారు. గతంలో పట్టాలి ఇచ్చిన లబ్ధిదారులందరికీ 3 సెంట్ల చొప్పున భూమి అప్పగించాలన్నారు. గతంలో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన 60 మంది లబ్ధిదారుల్లో 50 మందికి పైగా నిరుపేద చేనేత కార్మికులు, మైనార్టీ ముస్లింలే ఉన్నారన్నారు. గ్రామంలోని కొంతమంది కాంగ్రెస్ నాయకులు అధికారులతో కుమ్మక్కై గతంలో ఉన్న లబ్ధిదారుల అందరికీ కాకుండా ఒక్కొక్కరికి 70 గజాల చొప్పున మరికొంతమందికి ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన లబ్ధిదారులందరికీ భూమి అప్పగిస్తూనే గ్రామంలో మిగిలి ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ పథకం కింద భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. పేదలకు అన్యాయం చేయాలని చూస్తే సీపీఐ(ఎం) చూస్తూ ఊరుకోదు అన్నారు. ఎన్ని కేసులు, నిర్బంధాలు పెట్టినా భయపడేది లేదని హెచ్చరించారు. అవసరమైతే సిపిఎం ఆధ్వర్యంలో భూ పంపిణీ చేసి గుడిసెలు వేయిస్తామన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి అందజేస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వర్కాల చంద్రశేఖర్,శివశట్టి లాలయ్య,కొత్త శ్రీకాంత్, బోయిని మల్లేష్, దంతగాని శంకరయ్య,దొంత గోని అమరేందర్, జోకు మహేష్,గాజుల మల్లయ్య, షేక్ గౌస్,కోన సరస్వతి, సూరపల్లి వెంకటమ్మ, చిలుకూరి సంజయ్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డు తో పాటు మండలంలోని మొరిపిరాల, సర్వేపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తహశీల్దార్ లావణ్య ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి ఏపీఎం ఫకీరయ్య, ఆనంద్ ఆర్ మల్లికార్జున రావు సీసీలు లోడి భాస్కర్, వెంకన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులుటీసు చందర్ గౌడ్ బిజెపి డల అధ్యక్షులు గజరాజు



కాశీనాథ్ సిపిఎం డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్ దేవాలయ కమిటీ చైర్మన్ గుండెగాని ఐలయ్య మాజీ సర్పంచ్ జన్నాయి కోడే నగేష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ అఖిలపక్ష నాయకులు యాస ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి, తుమ్మల నర్సిరెడ్డి, బీసు ధనలక్ష్మి, సోలిపురం అరుణ పాల్గొన్నారు.

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శుక్రవారం | ఏప్రిల్ 11, 2025 | www.navatelangana.com

కారు ఢీకొని మహిళ మృతి

నవ తెలంగాణ-మోటకొండూరు



కారు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన గుడ్డేటి నర్సమ్మ(60) బుధవారం రాత్రి కిరాణ షాపుకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్ళడానికి రోడ్డు దాటుతున్న క్రమంలో రాయగిరి నుండి మోత్కూరుకు వెళ్తున్న కారు అతి వేగంగా మహిళను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె తలకు బలంగా తాకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కారు నడుపుతున్న వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

రోడ్డుపై బంధువుల రాస్తారోకో ధర్నా.. మృతి చెందిన మహిళ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు బంధువులు రాయగిరి మోత్కూర్ రహదారిలో కొండాపురం గ్రామం వద్ద రోడ్డు పై బైఠాయించి దాదాపు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. చివరికి యాదాద్రి ఏసిపి రమేష్ రంగంలోకి దిగడంతో గ్రామస్తులతో మాట్లాడి ధర్నాలు విరమించి సమస్య ను సద్దుమణిగించారు. స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ గ్రామస్తులతో బంధువులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

వాల్ రైటింగ్ ను ప్రారంభించిన చిరుమర్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



బి ఆర్ ఎస్ 25 వసంతాలు పూర్తిచేసుకుని ఈనెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో జరగనున్న రజతోత్సవ సభ సందర్భంగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గురువారం వాల్ రైటింగ్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేసి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

విస్తరిస్తున్న విద్యా కుసుమాలు

- ఎంజియూనివర్సిటీలో ఆరు కొత్త కోర్సులకు సిఫారసు
- యూనివర్సిటీ అభివృద్ధికై 350 కోట్ల ప్రతిపాదనలు
- 2025 26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభం అయితాయని ఆశిస్తున్నాం
- వైస్ ఛాన్సలర్ కాజా అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సమసమాజ స్థాపన ధ్యేయంగా.. నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బడుగు బలహీన వర్గాల విద్యార్థు,లకు విద్యా ఫలాలు అందిస్తుంది. నార్కట్‌పల్లి-నల్లగొండ రహదారి ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారులో 241 ఎకరాల్లో 2007వ సంవత్సరం సెప్టెంబర్ 4న ప్రారంభమై 250 కోట్లతో నిర్మితమైన 23 రకాల కోర్సులతో, 18 డిపార్ట్మెంట్ లతో,2400 మంది విద్యార్థులతో పరిడవిల్లుతోంది. ప్రకతితొడిగిన మణిహారంలా. 200 ఎకరాల్లో హరితహారం.జిల్లాకే తలమానికంగా నిలుస్తుంది ప్రవేశ దరఖాస్తుమొదలుకొని ప్రామాణిక పత్రాలు అందజేసే ప్రక్రియ దేశం లోనే పూర్తిస్థాయిలో డిజిటల్ ఆన్లైన్ ప్రక్రియను నిర్వహిస్తున విశ్వవిద్యాలయం.నేషనల్ అసెస్మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ బి ప్లస్ గ్రేడుతో కొనసాగుతుంది.

విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి విద్యార్థుల శారీరక మానసిక ప్రశాంతత కోసం ప్రత్యేకంగా యూనివర్సిటీ పరిధిలో యోగా తరగతులు నిర్వహించడం, సాయంత్రం వేళల్లో ప్రతిరోజు 100 గ్రాముల బలవర్ధకమైన అల్పాహారం అందించడం, యూనివర్సిటీలో దాతల సహకారంతో ప్రతి విద్యార్థికి ప్యూరిఫైడ్ ఫిల్టర్ చేసిన రక్షితనీటిని అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, లక్షన్నర పుస్తకాలుగల అతి పెద్ద గ్రంథాలయం అందుబాటులో ఉండడం, పోటీ పరీక్షల లో రాణించే విధంగా కాంపిటేటివ్ పుస్తకాలుఅందుబాటులో ఉన్నాయి.. 24 గంటల ఉచిత వైద్య సదుపాయం, నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో

అంబులెన్స్ సౌకర్యం కల్పించారు. సోలార్ పలకలు ఏర్పాటు చేసి విద్యుత్ రంగంలో సైతం కరెంటు ఉత్పత్తిని చేస్తు . తద్వారా యూనివర్సిటీకి విద్యుత్ వినియోగం. కరెంటు బిల్లు తగ్గించుకుంటున్నా రు.. జాబ్ మేళా క్యాంపస్ ప్లేస్మెంట్లు లా ద్వార విద్యార్థులకు ఉద్యోగాలు చేస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇస్తున్నాం. పరిశ్రమలు అవగాహన ఒప్పందాల ద్వారా లక్షల రూపాయల నిధులు సమకూర్చుకొని ల్యాబ్ ను ఆధునీకరించు కోవటం, శిక్షణ నియామకాలు ఇవ్వటం జరుగుతున్నది.

ఎంజి యూనివర్సిటీలో ఆరు కొత్త కోర్సులకు సిఫారసు

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం 21 కోర్సులతో కొనసాగుతుంది. ప్రస్తుత సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ ప్రాంత విద్యార్థుల కోసం స్థానిక జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ హుస్సేన్ నూతనంగా ఆరు కోర్సులను విశ్వవిద్యాలయంలో ప్రారంభించడానికి అనుమతులు ఇవ్వాలని ముఖ్యమంత్రికి ఇటీవల జరిగిన సమావేశంలో సిఫార్సు చేశారు.. ఫార్మసీ, లా కళాశాల, బీపీఈడి ,ఎంపిఈడి, ఎంఈడి, ఎంఏ గవర్నెన్స్ కోర్సులకు ప్రవేశ పెట్టడానికి విశ్వవిద్యాలయంలో అన్ని అర్హతలు ఉన్నాయని ప్రభుత్వానికి నివేదించారు .

యూనివర్సిటీ అభివృద్ధి కోసం 353 కోట్ల ప్రతిపాదనలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని సామాజిక వర్గాలకు ప్రస్తుత సమాజంలో కావలసిన అన్ని కోర్సులను విశ్వవిద్యాలయం నిర్వహిస్తూ నూతనంగా ప్రవేశపెడుతున్న కోర్సులకు నూతన భవనాలు, సెల్ఫ్ మేనేజ్మెంట్ తో కొనసాగుతున్న కోర్సులకు ప్రభుత్వం నిర్వహించే విధంగా, ప్రవేశపెడుతున్న నూతన కోర్సుల సిబ్బంది నియామకాల కోసం అదేవిధంగా అడ్మినిస్ట్రేషన్ భవనం కోసం మొత్తం 353 కోట్లు కావాలని ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు వి.సీ కాజా అల్తాఫ్ హుస్సేన్ పేర్కొన్నారు . నూతనంగా ప్రవేశపెడుతున్న కోర్సులకు సిబ్బందికి జీతభత్యాల కోసం 44 కోట్ల 15 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. నూతన భవనాల కోసం మూడు కోట్ల 9 లక్షల రూపాయలు ప్రతిపాదనలు పంపారు.


2025 -26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభం అయితాయని ఆశిస్తున్నాం: వైస్ ఛాన్సలర్ కాజా అల్తాఫ్ హుస్సేన్

నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో 2025 26 విద్యాసంస్థల్లో నూతన కోర్సులను ప్రారంభించుకోవడానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును అవసరాల కోసం కావలసిన కోర్సులను యూనివర్సిటీలో అనుకూల వాతావరణంగా ఉందని ప్రభుత్వానికి నివేదించాం కొత్త కోర్సులకు అనుమతులు వస్తాయని ఆశిస్తున్నాం.

ప్రకటనల కోసమే ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం


నవతెలంగాణ -మునుగోడు



ప్రభుత్వం కొన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ప్రకటనల కోసం మాత్రమే కేంద్రాలను ప్రారంభించిందని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ఆరోపణ చేశారు . గురువారం మండల కేంద్రంలోని చౌటుప్ప రోడ్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోన సంచులు లేకుండానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో ధాన్యం విక్రయించుకునేందుకు వచ్చిన రైతులు గోనె బస్తాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ధాన్యం ను అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు నష్టం కలిగే విధంగా తేమ , తాలు పేరుతో మోసం చేయకుండా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సన్న రకం , దొడ్డు రకం దాన్యముకు ప్రభుత్వం ప్రకటించిన 500 బోనసును అందించాలని కోరారు . వేసవికాలంలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల వద్ద నీడ , తాగునీరు తో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఖరీఫ్ ధాన్యం కు అందించాల్సిన బోనస్ను నేటికీ రైతు ఖాతాలలో జమ చేయకపోవడం దారుణమని మండిపడ్డారు . రైతులను ఇబ్బందులకు గురి చేసే విధంగా కేంద్రాలలో నిర్వాహకులు చేసినట్లయితే రైతులతోనే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్ , మండల కార్యదర్శి వేముల లింగస్వామి , ఉడుత లక్ష్మయ్య ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు



నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయవద్దని, రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించి ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో మండల కమిటీసమావేశం సీపీఐ(ఎం) నాయకులు రచ్చ గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. గ్రామాలలో సమస్యలు పెద్దఎత్తున పేర్కపోయాయని, వాటిని పట్టించుకుని తీర్చే నాధుడే లేడని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు చెప్పుకుందామంటే ఇంచార్జ్ అధికారులు కూడా అందుబాటులో దొరికే పరిస్థితి లేదనిఅన్నారు.భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం, జాబ్ కార్డు లింక్ పెట్టి ఆ పథకాన్ని కూడా అమలుచేయకుండా చూస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల బిక్షం టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య మండల నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మల్లెల శ్రీశైలం, మర్రిపల్లి మల్లయ్య,ఎరుకల పాపయ్య, ఏపురి బుగ్గ రాములు పాల్గొన్నారు.

మహిళ మెడలోంచి జారిపడిన పుస్తెల తాడు

- స్థానిక పిఎస్ లో అప్పగించిన బీఆర్ఎస్ నాయకుడు.

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ బజార్ లో గల మమత సిల్క్ సెంటర్ ఎదురుగా ఉన్న క్రాంతి క్లాత్ స్టోర్ ముందు ఓ గుర్తు తెలియని మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు జారిపడింది. గమనించిన స్థానిక బిఆర్ఎస్ నాయకుడు కల్పించుకొని పట్టణ పోలీసులకు అప్పగించి తన ఉదారభావాన్ని చాటుకున్న ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకొంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం గుర్తు తెలియని మహిళ కు చెందిన పుస్తెలతాడు క్రాంతి క్లాత్ స్టోర్ ముందు మెడలోంచి జారిపడింది. కాగా అక్కడే ఉన్న కుడకుడకి చెందిన మరో మహిళ కు పుస్తెల తాడు కంట పడడంతో ఆ మహిళ అట్టి వస్తువును అందుకుంది. అదే సమయంలో అక్కడే షాపింగ్ చేస్తున్న స్థానిక రెండవ వార్డుకి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఈ విషయాన్ని గమనించి సదరు మహిళను ప్రశ్నించాడు.జరిగిన విషయాన్ని ఆమె చెప్పడంతో వెంటనే ఆ బంగారు పుస్తెల తాడును స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలీసులకు అప్పగించారు.కాగా పుస్తేలతాడు పోగొట్టుకున్న మహిళా ఎవరైనా ఉంటే వెంటనే సూర్యాపేట పట్టణ పోలీసులను ఆశ్రయించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం

నేను నా దేశంలోని పిల్లలను బాలికలను మహిళలను పోషణ లోపం నుండి విముక్తులను చేస్తూ ప్రతి ఒక్కరిని ఆరోగ్యవంతులుగా తయారు చేస్తామని అంగన్వాడి టీచర్లు ప్రతిజ్ఞ చేశారు.గురువారం బొమ్మలరామారం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి జాతీయ పోషణ మాసం సందర్భాన్ని పురస్కరించుకొని అంగన్వాడి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ.. జాతీయ పోషణ మాసం సందర్భంగా ప్రతి ఇంటికి సరైన పోషణ పోషకాహారం తాగునీరు పరిశుభ్రతలపై సమాచార ఇస్తానని నేను పోషణ్ అభియాన్ ను దేశవ్యాప్త జన చైతన్యంగా మలుస్తానని ప్రతి ఇల్లు బడి పల్లె పట్టణం సరైన పోషణ నినాదాలతో మారు మోగేలా చేస్తానని ,ఈ జన చైతన్యం ద్వారా నా దేశ సోదరీ సోదరీమణులు పిల్లలు సంపూర్ణ ఆరోగ్య వంతులు అవుతారని మెరుగైన శక్తి సామర్థ్యాలతో జీవితాలను సార్థకం చేసుకుంటారని ప్రతి ఒక్కరితో ఈ సందర్భంగా ఆమె ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బేతాళ నాగమణి, ఎలబోయిన కరుణ ,తో పాటు అంగన్వాడీ ఆయాలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

వేసవికాలంలో ప్రజల దాహం తీర్చే అందుకోసం కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద ప్రయాణికుల, ప్రజల దాహంతీర్చేఅందుకోసం కేహెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాని మాజీఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కొరటికల్ మాజీ సర్పంచ్ కోల సత్తయ్య మండల కేంద్రంలో నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాజీ సర్పంచ్ లు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, లగ్గాని రమేష్ గౌడ్, కొడిమాల యాదగిరి గౌడ్ జిల్లానాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె బిక్షపతి, కాంబోజు భాను ప్రకాష్ మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ మండల నాయకులు చుంచు నాగరాజు, యశ్వంత్, సోలిపురం అరుణ, బీసు ధనలక్ష్మి, కోర వెంకన్న, నరేందర్ రెడ్డి, ఏలేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు


నవతెలంగాణ-నల్లగొండ



తిప్పర్తి మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లో , ఐకేపీ సెంటర్లలో వడ్ల కొనుగోళ్లవేగవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిప్పర్తి మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించి అధికారులను, రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కెట్లోకి వడ్లు వచ్చి 20 రోజులు కావస్తున్నా రైతులకు కాంటాలు కావట్లేదని వెంటనే కొనుగోలుని వేగవంతం చేయాలని గ్రామాలలో ఇంకా ప్రారంభించని ఐకేపీ సెంటర్లను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలులో అధికారులు తాలూ సాకు చూపిస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోమని అన్నారు వెంటనే ఎటువంటి ఇబ్బందులను రైతులను పెట్టకుండా దాన్యం కొలువును వేగంగా చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతు సంఘం నాయకులతో తహసీల్దార్ చర్చించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ దేవిరెడ్డి అశోక్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరు వెంకటరమణారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్ నాయకులు ఆకటి లింగయ్య పోకల శశిధర్ మంత్రాల మంగమ్మ మాలి భార్గవి శరత్ శ్రీనివాస్ రెడ్డి అశోక్ రెడ్డి ఝాన్సీ కోటిరెడ్డి రవి రమేష్ మధు పాల్గొన్నారు.

రైతులు ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దు

- చండూరు ఆర్డీవో శ్రీదేవి



నవతెలంగాణ-చండూరు

రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు. చండూరు రైతుసేవ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పీపీసీ అంగడిపేట, పీపీసీ కొండాపురం గ్రామాల్లో దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మెన్, డీసీసీబీ డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్నతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ యొక్క ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్-ఏ కు రూ.2320, గ్రేడ్-బి కు రూ.2300కు అమ్ముకోవాలని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, ఎఓ చంద్రిక, ఏఈఓలు శోభ, రాకేష్, సంఘం డైరెక్టర్లు కట్ట బిక్షం, బోడ ఆంజనేయులు, దోలె నర్సాజీ, అచ్చిన శ్రీనివాసులు, చెరుపల్లి ఆంజనేయులు, సంఘం సెక్రటరీ పాల్వాయి అమరేందర్రెడ్డి, సిబ్బంది, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ఎమ్మెల్యేజయవీర్



నవతెలంగాణ-పెద్దవూర

యాసంగి ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోళ్లు చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. గురువారం మండల కేంద్రం లోని సహకార వ్యవసాయం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేద్రం మండల కేంద్రం లోని సబ్ మార్కెట్ యాడ్ లో ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం కొలిచే యంత్రాలు, కాంటాలు, టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు, ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వరికోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులు పండించి ధాన్యం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నే విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అందరూ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీడీఓ సుధీర్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, వైస్ వైస్ ఛైర్మెన్ చంద్ర, కాంగ్రెస్ నాయకులు చింతూల చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, ఏఓసందీప్ రెడ్డి,సీఈఓ వదిరెడ్డి వెంకట్ రెడ్డి, మనోహర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పబ్బు యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ పూరే వెంకన్న, పాల్తీ శ్రీను, రమావత్ చీనా,సైదులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల చూపు.. బీఆర్ఎస్ వైపు

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలవుతలేదని,రాష్ట్ర ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే,పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని విజయ గార్డెన్ లో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని,బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సబ్బండ వర్గాలకు న్యాయం చేకూరిందన్నారు.అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తుందని అరెస్టులు బిఆర్ఎస్ కార్యకర్తలకు కొత్తేమి కాదని తెలిపారు.అబద్ధపు హామీలతో పట్టం కట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని మళ్ళీ రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న పార్టీ ఆవిర్భావ సిల్వర్ జూబ్లీ వేడుకలకు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని చలో వరంగల్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి, వెంకటేశ్వరరావు,మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ యాదవ్,మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్,రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ,బ్యాంకు చైర్మన్లు బాలం నరసింహ,పందుల యాదయ్య,జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్,పార్టీ మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి



నవతెలంగాణ-నిడమనూరు

ఏప్రిల్ 19 తర్వాత ఎప్పుడైనా గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళ్లనున్నారని, ఈలోపు గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, సీఐటీయూ మండల కన్వీనర్ కోమాండ్ల గుర్వయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు కూనపురి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల అభివృద్ధి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీఓ రమేష్‌కి కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన కానుంచి అనేక పర్యాయాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశామని అయినా కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోగా జటిలమవుతున్నాయని విధిలేని పరిస్థితిలో కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాలను సందర్శించి తమ వి న్యాయమైన కోరికలని మాకు ఓట్లేసి గెలిపిస్తే అధికారంలోకి రాగానే తమ సమస్యలు పరిష్కరించి అందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి నేడు మరిచిపోయారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని హర్వత కలిగిన బిల్ కలెక్టర్, కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని అన్నారు. పీఎం యోజన పోస్టల్ బీమా పథకాన్ని రెన్యువల్ చేయాలని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం మార్గంలో దశల వారి పోరాటాలలో భాగంగా ఈ నెల 16వ తేదీన జరిగే కలెక్టరేట్ ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి నెల గ్రామపంచాయతీతో సంబంధం లేకుండా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల మెడకు గుదిబండ లాగా ఉన్న జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీ ద్వారా కార్మికులకు చెప్పులు, బట్టలు, నూనె, సబ్బులు, బెల్లం తదితరములు ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీని అధికారులు నిర్లక్ష్యంతో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అమలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రెమడాల రాములు, కోశాధికారి పూర విజయ్, చిత్రం శీను, వెంకటమ్మ, కత్తుల నాగరాజు, సైదమ్మ, మైసయ్య, నరసింహ, మేరమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన బాటను ఇప్పించాలని ధర్నా

నవతెలంగాణ-రాజుపేట



బంటు గూడెంకు వెళ్లే దారి కబ్జాకు గురైందని వెంటనే న్యాయం చేయాలని కోరుతూ బంటు గూడెం గ్రామస్తులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తమకు అన్యాయం జరుగుతుందంటూ నినాదాలు చేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన తహసీల్దార్ ఇంద్రకర్ అనిత వెంటనే సంఘటన స్థలంకు వెళ్లి విచారణ జరిపి పంచనామా రిపోర్టును సిద్ధం చేయాలని ఆర్ఐ రమేష్ ను ఆదేశించారు. నర్సాపురం గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు నుండి బంటు గూడెం కు వెళ్లే సుమారు 400 సంవత్సరాల చరిత్ర గల బాట ఉందని గ్రామస్తులు ఫిర్యాదుల పేర్కొన్నారు. రాజుపేట గ్రామస్తులు, పెద్దలు, బంటు గూడెం పై అవగాహన ఉన్నవారు విచారణకు హాజరై 30 ఇండ్లు గల బంటు గూడెంకు 50 సంవత్సరాలకు పైగా బాట ఉందని గ్రామస్తులు ఆ బాటవెంటే రాకపోకలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయంపై పంచనామా జరిపి సాక్షాలను సేకరించిన ఆర్ఐ రమేష్ నివేదికను తహసిల్దార్ ఇంద్రకర్ అనితకు తెలిపారు. బాటను కబ్జా చేస్తూ సంధిల బాలరాజు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ఖడీలను బంటు గూడెం వాసులు ఆర్ ఐ సమక్షంలోనే తొలగించారు. సంఘటన స్థలం వద్దకు పోలీసులు కూడా వచ్చారు. గూడెంకు వెళ్లే బాటను కబ్జా చేయడం దారుణమని, గూడెం పుట్టినప్పటి నుండి బాట ఉందని బంటు గూడెం వాసులు చెప్పారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని హెచ్చరించారు.

పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మారనున్న అంగన్వాడీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సమగ్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనీ అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఇక నుండి పూర్వ ప్రాథమిక పాఠశాలలు(ప్రీ ప్రైమరీ స్కూల్స్) గా మారనున్నాయి. తొలుత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లోనేపూర్వ ప్రాథమిక విద్య (ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్)అందించనున్నామని మెటీరియల్ సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం అందించింది. అయితే జాతీయ విద్యా విధానంలో భాగంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ తప్పని సరి అని పేర్కొనడంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి - పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా పేర్ల బోర్డులను తయారు చేసి ఆయా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ప్రాజెక్టులకు పంపించారు. మండలాల్లో, పట్టణాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల గ్రామాల పేర్లు ముద్రించి పంపారు. వీటిని ఎప్పుడు అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చెస్తారని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతను ప్రశ్నించగా త్వరలో ఏర్పాటు చేస్తామని వివరించారు. మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్వాడి కేంద్రాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. అన్ని కేంద్రాల్లో ముందస్తు ప్రాథమిక విద్య తప్పనిసరిగా అందిస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల భవనాల గోడలపై పూర్వ ప్రాథమిక పాఠశాలల బోర్డులు ఏర్పాటు చేస్తామని ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్. చంద్రకళ తెలిపారు.

అంగన్వాడీలో బాలపోషణ పై అవగాహన

నవతెలంగాణ-చండూరు



మండలంలోని ఇడికూడ, శిర్దేపల్లి అంగన్వాడీ కేంద్రాలల్లో గురువారం పోషణ పక్షం వారోత్సవాలలో భాగంగా ఐసీడీఎస్ అంగన్వాడి సెంటర్లో చిన్న పిల్లలకు బాలపోషణ పై సూపర్వైజర్ యాదమ్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, బాలింతలు మిల్లెట్స్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, జ్యోతి, శోభ, ఉపాధ్యాయులు శరత్బాబు, పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్, ఐకేపీ సీసీ అంజయ్య, ఏఎన్ఎం మహేశ్వరి, ఆశా వర్కర్స్ జ్యోతి,విబికే పద్మ, పక్రాబేగం తదితరులు పాల్గొన్నారు.

ధర్మేంద్ర కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దాచారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నెవురి ధర్మేంద్ర తల్లి నెవురి పిచ్చమ్మ వారం రోజుల క్రితం మరణించగా గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి తల్లి పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్ ,బూడిద బిక్షమయ్య గౌడ్, కంచర్ల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్లు ఎలిమినేటి సందీప్ రెడ్డి, దీపికా యుగంధర్ రెడ్డి, రేగటి మల్లికార్జున్ రెడ్డిలు పాల్గొన్నారు.

రైతులను దోచుకుంటున్నారు

- అందని మద్దతు ధర
- నష్టాల్లో అన్నదాత
- కరువైన అధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-వేములపల్లి

ఆరుగాలం కష్టించి పండించిన పంటను మద్దతు ధరకు అమ్ముకోలేక పోవడంతో అన్నదాత పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంట కు కనీస మద్దతు ధర లేకపోవడంతో రైతులు నష్టాల పాలవుతున్నారు. ప్రస్తుత రబీ సీజన్లో పండించిన వరి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తే సిండికేట్ గా మారి అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. గత ప్రభుత్వంలో2800 నుండి 3000 వరకు ధర పలికిన ధాన్యం ప్రస్తుత రబీ సీజన్లో 2000 నుండి 2300 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. పెరిగిన పెట్టుబడుల ఖర్చులు, మద్దతు ధర లేకపోవడం వల్ల రైతులు నష్టాల పాలవుతున్నారు.

మండలంలో రబీ సీజన్‌లో సుమారు 20000 ఎకరాలకు పైగా రైతులు వరి సాగు చేశారు. ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చు పెరగడంతో ఎకరాకు 35 వేలకు పైగా పెట్టుబడి పెట్టి వరి సాగు చేస్తున్నారు. సాగుచేసిన రైతులకు మిల్లర్లు సరైన ధర పెట్టకపోవడంతో చివరికి అప్పులే మిగులుతున్నాయి. కౌలు రైతుల పరిస్థితి దారుణంగా మారింది. ధర పెంచాలని మిల్లుల వద్ద ఆందోళన చేసినప్పటికీ మిల్లర్లు 'అంతా మా ఇష్టం' అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు, పాలకులు దృష్టి సారించి పెట్టుబడుల కనుగుణంగా ధాన్యానికి మద్దతు ధర ఇప్పించాలని వేడుకుంటున్నారు.



పర్యవేక్షించని అధికారులు:

మిల్లుల వద్ద అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల మిల్లర్ల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. సిండికేట్ గా మరి కొన్ని మిల్లు మాత్రమే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. హెచ్ఎంటి ధాన్యానికి 2000 రూపాయలు, చింటూ రకానికి చెందిన ధాన్యానికి 2200 ధర నిర్ణయిస్తున్నారు. దీనివల్ల రైతులకు కనీసం పెట్టుబడి కూడా వెళ్లడం లేదని రైతులు వాపోతున్నారు. మిల్లుల వద్ద అధికారుల పర్యవేక్షణ కరువైంది. మార్కెటింగ్ కమిటీ, సివిల్ సప్లై, రెవెన్యూ ,వ్యవసాయ శాఖ, తూనికలు కొలతలు అధికారులు లేకపోవడంతో మిల్లర్లదే ఇష్ట రాజ్యాంగ నడుస్తుంది. ప్రజా ప్రతినిధులు సైతం రైతుల ఇబ్బందులపై దృష్టి సారించి సాధించడం లేదని విమర్శలు వస్తున్నాయి. రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

సన్న ధాన్యం కొనుగోలు చేయని ఐకేపీ కేంద్రాలు

మండలంలోని లక్ష్మీదేవి గూడెం, ఆమనగల్ గ్రామాల్లో ఐకెపి కేంద్రాలను ప్రారంభించినప్పటికీ సన్న ధాన్యం కొనుగోలు కనిపించడం లేదు. 500 రూపాయలు బోనస్ ప్రకటించినప్పటికీ రైతులు ఐకెపి కేంద్రాలకు దాన్యం తరలించడానికి సుముకత చూపడం లేదు. తేమశాతం ఉండాలంటే సన్నధాన్యానికి ధర గిట్టుబాటు కాదనే ఉద్దేశంతో రైతులు ఐకేపీ కేంద్రాలకు దాన్యం తరలించడం లేదని రైతుల అభిప్రాయం. తేమతో సంబంధం లేకుండా ఐకెపి కేంద్రాల్లో మద్దతు ధరకు సన్నధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మిల్లులకు తరలించిన ధాన్యానికి సైతం 500 బోనస్ అందివ్వాలని రైతులు కోరుతున్నారు. ఐకేపీ కేంద్రాల్లో బీపీటీ, సాంబ మసూరి, జేజీఎల్, ఎల్ఎస్ఆర్ వంటి సన్న రకాలకు మాత్రమే మద్దతు ధర అందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కానీ మండలంలో హెచ్ఎంటి, చింటూ వంటి రకాలు మాత్రమే ఎక్కువ సాగు చేశారు. వీటిని ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు లేకపోవడం వల్ల తప్పని పరిస్థితుల్లో మిల్లులకు తరలించాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

కనీస మద్దతు ధర పెట్టడం లేదు: లింగయ్య, ఉల్కపట్నం



ఏసంగిలో 7 ఎకరాల సాగు చేశాను. ఎకరానికి రూ.40000 సుమారుగా పెట్టుబడి పెట్టాను. ధాన్యం అమ్ముకుందామని వస్తే రూ. 2000కు అప్పులు తప్ప మిగిలేదేమి లేదు. గతంలో 29 వందల వరకు ధర పెట్టారు. అధికారులు దగ్గర ఉండి ధర ఇప్పించాలి.

విద్యార్థినులు ఉన్నత లక్ష్యసాధనకు కృషి చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-పెద్దవూర



గురువారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర లోని గిరిజన బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా విద్యార్థినిలతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. భోజనం ఎలా ఉందని? ఎలా చదువుకుంటున్నారని? ప్రశ్నించారు. బాగా చదువుకోవాలని చెప్పారు.ఐఐటి అంటే ఏమిటి? క్రిటికల్ కేర్ యూనిట్? జాకెట్? తదితర పదాలకు స్పెల్లింగ్‌లను అడిగి తెలుసుకున్నారు.అంతేగాక కాకతీయ సామ్రాజ్యం, ఇతర సామ్రాజ్యాలు, మహాలక్ష్మి దేవత, గురించి అడిగి వారి తెలివితేటలను పరిశీలించారు. ఐఐటీ సాధించేందుకు లెక్కల్లో పర్ఫెక్ట్ గా ఉండాలన్నారు. ఐఐటి చదివే విద్యార్థులకు నల్గొండలో ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తానని, ఎంత మందికి కోచింగ్ కావాలో పేర్లు ఇవ్వాలని అడిగారు. ఎంతమంది డాక్టర్ కావాలనుకుంటున్నారని ?డాక్టర్ కావాలంటే ఏం చదవాలని? అడిగారు. నల్గొండలో అండర్ గ్రాడ్యుయేషన్ నీట్‌కు ఐదు సంస్థలు ఉన్నాయని వాటిని ఉపయో గించుకోవాలని తెలిపారు. అంతేకాక ఇటీవలే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించడం జరిగిందని, 40000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ద్వారా రహదారి ప్రమాదాలు ,ఇతర సమయాలలో అత్యవసర సమయాల్లో వైద్యం అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఇవన్నీ ప్రిపేర్ అయ్యేవారికి బాగా పనికొస్తుందని చెప్పారు. విద్యార్థినిలు బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, కలెక్టర్ స్థాయిని మించి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి రాజ్ కుమార్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ,ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-పెద్దవూర



కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ పెద్దవూర మండల కమిటీ సమావేశం దోరేపల్లి మల్లయ్య అధ్యక్షతన ఉట్లపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికే సామాన్యులకు ఉపాధి అవకాశాలు లేక వస్తున్న కొద్దిపాటి వేతనాలు ఏమాత్రం సరిపోక పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను భరించలేని ఈ పరిస్థితుల్లో గ్యాస్ కు రూ.50 పెంచి పేదలపై భారాలు మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దకేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను, గ్యాస్ పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలందరితో కలిపి ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, మండల నాయకులు దోరపల్లి మల్లయ్య, చిరు నాగర్జున, పరమేష్, డి కొండల్, తరి రామకృష్ణ, చుక్క రమేష్, రామావత్ దేశనాయక్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్

నవతెలంగాణ-నాగర్జునసాగర్



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను త్వరలోనే రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిని నాగార్జునసాగర్ నియోజకవర్గానికి తీసుకురానున్నట్లు నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో ఆధునీకరించిన బస్తీ దవఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ పైలాన్ కాలనిలో ఉన్న కమలానెహ్రూ ఆసుపత్రికి అనుసంధానంగా పైలాన్ కాలని బస్తీ దవఖాన పనిచేస్తుందని, ఈ దవఖాన పైలాన్ కాలనీ ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ ఆయా సబ్ సెంటర్ల పరిధిలో ఉన్న గృహస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏఎన్ఎంలు ,ఆశ కార్యకర్తలు ఇళ్లిళ్లు తిరిగి వ్యాక్సినేషన్, ఇతర వైద్య సదుపాయాలను కల్పించే వారని, వారికి ఉన్న పనిభారాన్ని తగ్గించేందుకుగాను జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో బస్తీ దవాఖాన సౌకర్యం మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, వైద్య శాఖ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణకుమారి, ఉప జిల్లా వైద్యశాఖ అధికారి కేశ రవి, పెద్దవూర ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నగేష్, బస్తీ దవఖాన వైద్యాధికారిని డాక్టర్ శుభ శ్రీ, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, పెద్దవూర తాసిల్దార్ శ్రీనివాస్, సాగర్ సిఐ శ్రీను నాయక్, ఎస్ఐ సంపత్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, రమేష్ జి,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

హాస్టల్లో హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి మండలం పరిధిలో ఉన్న మహాత్మ జ్యోతి పూలే స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ అనంతారం హాస్టల్, ఎస్టీ గిరిజన గ్రామీణ ఆశ్రమ పాఠశాల పగిడిపల్లి విద్యార్థి, విద్యార్థునులకు హెల్త్ క్యాంపు మండల వైద్యాధికారి డాక్టర్ యామిని శృతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు . వంటశాల, స్టోర్ రూమ్ పరిసరాలను పరిశీలించారు మరియు వడదెబ్బ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన శిబిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపల్లె దవాఖాన డాక్టర్ మురళీమోహన్, విజయ,వసుధ,సురేష్ కుమార్, లింగలక్ష్మి, శోభ కల్పన పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్, డాక్టర్ చావా ఆశ్లేష కుమార్తె తొమ్మిదవ పుట్టినరోజు సందర్భంగా హాస్పిటల్ పక్కన చలివేంద్రం ఏర్పాటు చేశారు. జిల్లా గ్రంథాలయానికి ఫ్యాన్లను బహూకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థుల అవసరాలు కార్యదర్శి ని అడిగి తెలుసుకుని అక్కడకు వచ్చు వారి సౌకర్యార్థం ఫ్యాన్లు ఇచ్చినందుకు జిల్లా గ్రంథలయ శాఖ చైర్మన్ ఎండి అవైస్ చిస్తి డాక్టర్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్ చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతన ప్రమోద్ కుమార్ , హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్ర అనూజకి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విధి నిర్వహణలో భాగంగా ఆన్లైన్ అటెండెన్స్ కోసం వెళుతూ రాయగిరి బోనగిరికి మధ్యలో గుర్తుతెలియని వాహనము తగిలి రోడ్డు ప్రమాదానికి గురైన ఆరోగ్య మిత్ర కే అనుజ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం తోటి ఆరోగ్య మిత్రులందరూ కలిసి 1 లక్ష రూపాయల సాయం అందజేశారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ ని కలిసి అనుజ కి తగిన సహాయ కోరారు. సీఈఓ ట్రస్ట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఈఓకి ఆరోగ్య మిత్రాలందరి పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు భూపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సుమన్, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగరాజు, భువనగిరి జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి కాటమయ్య, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో ఐకెపిఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ శేషగిరిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వను నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగ చారి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, ఏపిఎం వెంకటేశ్వర్లు, సిసి యాదయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల గోటి జోజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమన్న, మేకల పవన్, మండల సమైక్య అధ్యక్షురాలు అల్లే కల్పన పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రంలో మూడవ అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం సూపర్వైజర్ మధురమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మధురమ్మ మాట్లాడుతూ.. చిరుధాన్యాల గురించి వాటినుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయసు మహిళలకు బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన గజ్జెల్లి రేష్మ, బాబు దంపతుల కూతురు అశ్వినికి ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మల్లమ్మ, రాములమ్మ, నాగమ్మ, వైద్య సిబ్బంది మరియరాణి, ఆశ వర్కర్లు, తల్లులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఆయా యాదమ్మ పాల్గొన్నారు.

వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

నవతెలంగాణ-కేతపల్లి

ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే నెరవేర్చాలి అని తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్ అన్నారు. గురువారం కేతేపల్లి మండలంలోని గ్రామాలు పర్యటించి అక్కడ వారి చేత ముఖ్యమంత్రి కి పింఛన్ 6 వేల కొరకు, ఉచిత బస్సు సౌకర్యం కొరకు అంత్యోదయ రేషన్ కార్డు కొరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల చేత ఈ మూడింటి హామీలపై ప్రభుత్వానికి దరఖాస్తులు సేకరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రామచంద్రు సైదులు పాల్గొన్నారు.

మార్కులు వద్దు.. గ్రేడింగ్ ముద్దు

- డీఈఓకు మెమోరాండం అందజేత

నవతెలంగాణ-భువనగిరి



పదవ తరగతి ఫలితాలను పాత పద్ధతి, గ్రేడింగ్ విధానంలో విడుదల చేయాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా పగిడాల జలందర్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఈఓ కు మెమోరెండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడింగ్ పద్ధతిని ఎత్తివేసి మార్కులు ఇవ్వడం వల్ల కార్పొరేట్ స్కూల్స్‌కు లబ్ది చేకూరుతుందని అన్నారు. విద్య సంవత్సరం మొదటి నుండి గ్రేడింగ్ పద్దతిలో చదివిన విద్యార్థులు ఆకస్మాతుగా మార్కుల విధానంగా మార్చడం శోచనీయమన్నారు. గ్రేడింగ్ పద్ధతిలో 90 పైన మార్కులు వచ్చిన విదర్థులందరికి ఒకే గ్రేడింగ్ ఇవ్వడం వల్ల నిరూత్సాహం చెందకుండా ఉంటారన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోని గ్రేడింగ్ రూపంలో ఫలితాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీస్మార్ట్ సభ్యులు మిర్యాల దుర్గాప్రసాద్, బట్టి రెడ్డి రవీందర్ రెడ్డి, తోటకూరి యాదయ్య, నోముల బస్వా రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

- మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆరుగాలం కష్టం చేసి వారి ధాన్యం పండించిన రైతులు, దళారులకి ధాన్యాన్ని అమ్మి ఆర్థికంగా మోసపోవద్దని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం నవతెలంగాణతో ఆమె మాట్లాడారు. ఆలేరు, యాదగి రిగుట్ట, తుర్కపల్లి, రాజపేట, మోటకొండూరు, మండలాల పరిధిలో రైతులకి, ధాన్యం కొనుగోలులో భాగంగా, అన్ని సౌకర్యాలు సమకూర్చినట్లు తెలిపారు. కొనుగోలు విషయంలో అవకతవకలు జరగకుండా చూస్తామన్నారు. బార్ ధాన్, సుతిల్, వాహనాల కొరత లేకుండా చూస్తామని చెప్పారు. మిల్లర్ల నుండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకు ంటామన్నారు. దన్యమ్ కొనుగోలు అనంతరం డబ్బులు సకాలంలో రైతులకు అందేలా కృషి చేస్తామన్నారు. హమాలీల ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎగ్గిడి యాదగిరి, చిలక కిష్టయ్య, బాలరాజు, విట్టల్ నాయక్, నజీరుద్దీన్, పుచ్చుల జహంగీర్ పాల్గొన్నారు.

సత్యసాయి సేవాసమితి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- డిపో మేనేజర్ సిఎచ్. మురళీ కృష్ణ

నవతెలంగాణ-భువనగిరి

వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చటానికి భువనగిరి బస్ స్టేషన్ నందు శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి. ఎచ్ మురళీ కృష్ణ అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో చలివేంద్రంను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్యాత్మిక కన్వీనర్ సోమ సీతా రాములు, భువనగిరి కన్వీనర్ సోమ కృష్ణమూర్తి, రచమల్ల వినోద్, ప్రవీణ్ గౌడ్, రాంచందర్, పెంట బాలరాజు,సోమ సరస్వతి, రాచమల్ల భాగ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, గురువారం మజ్జిగ దాత నల్ల మాధురి దిలీప్ దంపతులు సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్ష సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

పోషణపక్షంలో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ 8వ వార్డు అనంతారం లోని అంగన్వాడి కేంద్రానికి తుంగతుర్తి సిడిపిఓ శ్రీజ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తల్లులకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణిగా ఉన్న 280 రోజులు బిడ్డ పుట్టినంక రెండు సంవత్సరాలు అంటే 720 రోజులు వరకు మొత్తం వెయ్యి రోజులు గురించి పాటించవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం చిన్నపిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కందుకూరి మంగమ్మ ,ఏఎన్ఎం బేబీ, అంగన్వాడి టీచర్లు ధనమ్మ, వెంకటమ్మ ఆశ వర్కర్ దసరమ్మ, అంగన్వాడి హెల్పర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

.నూతన వధూవరులను ఆశీర్వదించిన బత్తుల ఉషయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని అమ్మనబోలు ఫంక్షన్ హాల్‌లో గురువారం బాగిగూడెంకు చెందిన తోడుసు మల్లయ్య కుమార్తె శిరీష , సాయి చరణ్ తేజల వివాహ మహోత్సవానికి నార్కట్‌పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుడుసు వీరయ్య, సైదిరెడ్డి, శ్రీను, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఆలేరు పట్టణం, మండలంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులు రూములతో కూడిన వర్షం కురిసింది. మండలం లోని మంతపురి గ్రామానికి చెందిన పల్లా రాజిరెడ్డి బావి వద్ద పిడుగుపాటుతో గేదె మృతి చెందింది. గేద మృతితో రైతు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతు కోరారు.

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఎల్ఐసీ వెన్నెముక



- ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఆర్ బలరాం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఎల్ఐసీ వెన్నెముకగా నిలిచిందని ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఆర్ బలరాం అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలో భారతీయ జీవిత బీమా సంస్థ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ ఆర్ బలరాం ఆధ్వర్యంలో 2025-26 నూతన ఆర్థిక సంవత్సరం పూజా కార్యక్రమం ఉద్యోగులు ఏజెంట్ల సమక్షంలో ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జీవిత బీమా తీసుకోవాలని ఆపద కాలంలో కుటుంబానికి ఆర్థిక రక్షణగా ఉంటుందని అన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో డివిజన్ లో రికార్డు స్థాయిలో వ్యాపారం చేసిన భువనగిరి బ్రాంచ్ తరుపున బ్రాంచ్ మేనేజర్ బలరాం, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావుని సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ మధుసూదన్ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వర్ రావ్, వెంకటేశం, కృష్ణయ్య, శ్రీనివాస్, శంకర్, ఇందుమతి, మాధురి, వినోద్, వీరయ్య, మౌనిక, లావణ్య, ఏజెంట్ల సంగం అధ్యక్షులు కరకాల సుదర్శన్, వెంకన్న, గద్దె నర్సింహ అబ్బగాని వెంకట్, మల్లేశం, అన్నం విరారెడ్డి, వెంకటయ్య, ఆకుల ఆంజనేయులు చంద్రమౌళి, వళ్ళందస్ పరమేష్, బోయిని సతీష్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన బిక్షమయ్యగౌడ్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, సూర్యాపేట శాసనసభ్యులు మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డితో కలిసి, గురువారం హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీ వద్ద రామోజీ ఎచ్‌పి పెట్రోల్ బంక్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బూడిద బిక్షమయ్య గౌడ్‌ని శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

పిచ్చమ్మ కుటుంబానికి పరామర్శ..

మోత్కూర్ మండలం దాచారం గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేవూరి ధర్మేందర్ రెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల మరణించడంతో.. వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు డా గాదరి కిశోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి , మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, గుజ్జ యుగంధర్ రావు , రచ్చ లక్ష్మి నర్సింహ రెడ్డి , రేగట్టే మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-మోటకొండూరు



మండల కేంద్రములో గురువారం రోజున రైతులు పండించిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కు ప్రభుత్వం గిట్టు బాటు ధర కల్పిస్తుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. అనంతరం సహకార బ్యాంక్ డైరెక్టర్ లు శాలువా తో ఎమ్మెల్యే గారిని సన్మానించి మోటకొండూరు పి ఎ సి ఎస్ సహకార బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పదించిన ఎమ్మెల్యే అతి త్వరలో రైతులకు మేలు జరిగే విధంగా బ్యాంకు ఏర్పాటు చేయబోతన్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని అమ్మనబోలు గ్రామంలో PACS వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. "సన్నబియ్యం"తో లబ్దిదారుని ఇంట్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీబీర్ల అయిలయ్య భోజనంలి మోటకొండూరు మండలం అమ్మన బోలు గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం తో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారులి నిరుపేద లబ్ధిదారుల కుటుంబం తో కలసి సహపంక్తి భోజనం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం చాలా బాగున్నాయని మహిళలు,ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొంతంమోహన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి నెమ్మాణి సుబ్రహ్మణ్యం , మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చి మట్ల మధార్ గౌడ్ , ఆలేరు పీ ఏ సి ఎస్ చైర్మన్ మౌలగాని మల్లేష్ , మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు , జిల్లా పరిషత్ సీఈవో. శోభారాణి,తహసీల్దార్ నాగ దివ్య ,ఎంపీడీఓ ఇందిర, ఏ ఓ రమాదేవి, ఏ ఈ ఓ సంధ్య, ఆర్ ఐ లు ఆసిఫ్, రామారావు, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య , భద్రా రెడ్డి యాది రెడ్డి , ఆరె రమేష్ , సింగిరెడ్డి సత్తి రెడ్డి , అనితా కృష్ణా రెడ్డి డాక్టర్ కంకల ఎలెందర్ ,భూమండ్ల శ్రీనివాస్, బాల్ద రామ కృష్ణ, గ్రామ శాఖ బుగ్గ కొమురయ్య, బీస కృష్ణం రాజు, పన్నాల నర్సిరెడ్డి, నాయిని రామ చంద్ర రెడ్డి, లొట్ల విఠల్ రెడ్డి, దాసరి సత్తి రెడ్డి, కోల కృష్ణ, ఎగమాటి అంజిరెడ్డి, సామ రవీందర్ రెడ్డి, రాం రెడ్డి , , జాన్ రెడ్డి, క్యాస గల్ల చందు, నలమాస విశ్వనాధం, శీల బాల కృష్ణ, మహిళ మండల అధ్యక్షురాలు, బోయిని ఝాన్సి, బొట్ల కవిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా కల్పించాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

ఆరోగ్య శ్రీ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రాలకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ గురువారం మండలానికి చెందిన ఆరోగ్య మిత్రాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ఆధ్వర్యంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ కర్ణన్‌కు హైదరాబాదులోని ఆయన చాంబర్‌లో వినతిపత్రం అందజేశారు. ఇటీవల విధి నిర్వహణలో ప్రమాదానికి గురై హైదరాబాదులోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఆరోగ్య మిత్రా కే అనూజకు చికిత్స నిమిత్తం ట్రస్ట్ తరఫున ఆర్థిక సాయం అందజేయాలని కోరారు.అంతకుముందు కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా అనూజ కు రాష్ట్ర ఆరోగ్య మిత్రాల యూనియన్ తరఫున చికిత్స నిమిత్తం ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు భూపాల్,రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్,సుమన్,సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగరాజు,భువనగిరి జిల్లా అధ్యక్షులు మహేష్,ప్రధాన కార్యదర్శి కాటమయ్య,ఆరోగ్య మిత్రా జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం అని ఈదులగూడెం హౌసింగ్ బోర్డ్ 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. గురువారం హౌసింగ్ బోర్డ్‌లోని లబ్ధిదారుల ఇంట్లో విందు భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలో పదిలంగా ఉంటుందన్నారు. నిరుపేదలు రెండు పూటలా కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-మోటకొండూరు

గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ ,మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం మట్లాడుతూ అంతర్జాతీయ గ్యాస్ చమురు ధరలు తగ్గుతుంటే భారతదేశంలో పెరగడం విడ్డూరంగా ఉందనీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ధరలు తగ్గించి ఒకేసారి పెంచడంతో పేద ప్రజలకు భరించలేని భారం మోపి వెంటనే కేంద్ర ప్రభుత్వం చమురు ధరలను తగ్గించాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ మోటకొండూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర తగ్గించాలని నిరసన కార్యక్రమం చేస్తూ నిత్యవసర ధరలు పెరగడంతో ప్రజలకు తీరని ఇబ్బందులు పడుతున్నారని బిజెపి ప్రభుత్వం హిందువుల పేరుతో పబ్బం గడుపు కోవడమే తప్ప దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని పేదలకు తిండి విద్య ఆరోగ్యం దూరం చేయడమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని దక్షిణ భారతదేశంలో వ్యాపారస్తులు లక్ష కోట్లు కట్టబెట్టడం కోసం పనిచేస్తుందని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ చమురు ల ధరలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న ఆలేటి బాలరాజు బీరకాయల మల్లేష్ సుదగాని వెంకన్న పల్లె శీను బొలగాని అశోక్ ,జీవికలపల్లిపాండు, సిద్దుల కుమారస్వామి జీవికలపల్లి గణేష్ బీరకాయల నరసింహ బీరకాయల పోశయ్య,కట్ల శీను నరసింహ చారి, గిరబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్టానికి శ్రీరామరక్ష

- **మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**

నవతెలంగాణ-నాంపల్లి

కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఏప్రిల్ 27న వరంగల్లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ నాంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాలను మోసం చేసిందని విమర్శించారు. రూ.2లక్షల రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతులకు రైతుబంధు ఇవ్వకుండా ఆ నిధులతో కొంతమందికే రుణమాఫీ చేసిందని విమర్శించారు. మొదటి విడత పూర్తిగా రైతు భరోసా ఇవ్వకుండా రెండవ విడత నామమాత్రంగా రైతు భరోసా కొంతమందికి ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులకు నాణ్యమైన 24 గంటలు విద్యుత్ సరఫరా చేసిందని నేడు ఆ పరిస్థితులు లేవని విమర్శించారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 24 గంటల కరెంటు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేకపోతుందని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిందని నేడు కాంగ్రెస్ మంచినీటిని ఇవ్వలేకపోతుందని ప్రజలు గ్రామాలలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని కాంగ్రెస్ పతనం మొదలైందని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరైన నిధులకే అప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులకే ఇప్పుడు మళ్లీ శంకుస్థాపనలు చేస్తున్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీ ఆర్ ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ముఖ్యమంత్రి కేసీఆర్ కావడం పక్కా అని ధమా వ్యక్తం చేశారు. సమావేశానంతరం రజతోత్సవ సభకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, ఇట్టం వెంకటరెడ్డి, పోగుల వెంకటరెడ్డి, భాషిపాక రాములు, నాంపల్లి సత్తయ్య, నాయిని శేఖర్ రెడ్డి, కడారి శ్రీశైలం, నాగులవంచ శ్రీలత, నక్క చంద్రశేఖర్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎండి సలీం, సర్దార్ నాయక్, పూదరి సైదులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి సెక్టార్ పరిధిలోని చలకుర్తి 2అంగన్వాడీ కేంద్రం లో గురువారం సూపర్ వైజర్ గౌసియా బేగం ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా



సూపర్ వైజర్ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు సరైన పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమి క పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, నజీర్, శ్రీదేవి, రేణుక, ఆయా పద్మ, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కామేశ్వరమ్మ మృతి బాధాకరం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



మండలంలోని రోలకల్లు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిమ్మల విష్ణువర్ధన్ రెడ్డి తల్లి కామేశ్వరమ్మ మృతి బాధాకరమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం రోలకల్లు గ్రామంలోని రామేశ్వరమ్మ నివాసంలో అమె మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు యెల్గూరి వల్లప రెడ్డి, అర్వపల్లి నర్సింహ్మా,యర్ర యదగిరి, బొడ్డుపల్లి మహేందర్,గోలి గిరి, రమావత్ దామోదర్, పోలే వెంకట్,గణపురం సైదులు,యర్ర వంశీ, కత్తుల రమేష్,మారుపాక ప్రదీప్‌పాల్గొన్నారు.

ఘనంగా కానూరి వర్ధంతి

నవతెలంగాణ-నకిరేకల్

అరుణోదయ వ్యవస్థాపకుడు కానూరి వెంకటేశ్వర రావు (కానూరి తాత) 10వ వర్ధంతి సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనం లో ఆయన చిత్రపటానికి అరుణోదయ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయి కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమైక్య రాష్ట్ర నాయకులు ఏమి రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కళ కళ కోసం కాదని కల ప్రజల కోసమని, తన ఆట పాట మాట ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన పీడిత ప్రజలను చైతన్యం చేయడంలో కానూరి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ, అరుణోదయ, ప్రజా సంఘాల నాయకులు ఇందూరు సాగర్, గజ్జి రవి, మామిడోజు ఎంకన్న, బండారు వెంకన్న, బొంగరాల నరసింహ, పుట్ట సత్తయ్య, పిట్టల అనిల్, కల్లూరి అయోధ్య, ప్రభాకర్, సాయినాథ్, కార్తీక్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మెన్

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని కుదాభక్షపల్లి గ్రామంలో గురువారం రైతు సేవ సహకార సంఘం శివన్నగూడ ఆధ్వర్యంలో ఆ సంఘం చైర్మెన్ బాలం నరసింహ దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాల్ మార్కెట్ వైస్ చైర్మెన్ నక్క శ్రీనివాస్ యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని, దళారులు ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తాలు, మట్టిపెల్లలు లేకుండా వడ్లను ఆరబెట్టుకుని తీసుకువచ్చి ఏ గ్రేడ్ రకంకు రూ. 2320 మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు,ఏపీఎం వెంకట్,మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, శివన్నగూడ దేవస్థానం చైర్మన్ రాపోలు గిరి, సంఘం డైరెక్టర్‌లు, మాజీ సర్పంచ్ చిట్యాల యాదగిరిరెడ్డి, వెన్నమళ్ళ నర్సింహ, మాజీ ఎంపీటీసీ దాసరి గోపాల్, తుమ్మల వరప్రసాద్,ఊరు పక్క జంగయ్య, ఊరు పక్క మహేందర్, ఏఈఓ లు,రైతులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు చివరి తేది ఏప్రిల్ 19

నవతెలంగాణ-నాగార్జునసాగర్



2025 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నాగార్జున సాగర్ పాలిటెక్నిక్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య ఓ ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025-26విద్యా సంవత్సరానికిగాను సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఏప్రిల్ 19 వరకు దరఖాస్తులు చేసుకోవాలని పాలిటెక్నిక్ పరీక్ష తేది.13-05-2025 మంగళవారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటిగా పేరుగాంచిన నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రతి సంవత్సరం వివిధ కోర్సుల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుతున్నారని ఆయన తెలిపారు. సాంకేతిక విద్య కున్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో ఉద్యోగ పరంగా ఎంతో ప్రాముఖ్యత గాంచిన పాలిటెక్నిక్ సాంకేతిక విద్య నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తుకు మార్గదర్శనం చూపిస్తుందని ప్రిన్సిపాల్ అన్నారు. ఇతర వివరాలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ పైలాన్ కాలనీ, నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలన్నారు.

గర్భిణులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-మర్రిగూడ



తల్లి పిల్లల ఆరోగ్య సంరక్షణకు గర్భిణులు తప్పకుండా నాలుగు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చింతపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ సక్కుబాయి అన్నారు.పోషణ అభియాన్ లో భాగంగా గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని శివన్నగూడ, కొండూరు అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమం లో ఆమె మాట్లాడారు.పోషణ పక్షంలోని థీమ్ వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించి,గర్భిణీ స్త్రీలు ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద,శ్రీలత,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి సౌజన్య,అంగన్వాడీ టీచర్లు,ఆశాలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

జిల్లాలో నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి.

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. ఈ నిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు..

ఎమ్మెల్సీ సత్యంను సన్మానించిన సీపీఐ(ఎం) మండల నాయకులు

నవతెలంగాణ- మునుగోడు:



ఎమ్మెల్సీ ఎన్నికైన సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను గురువారం సీపీఐ(ఎం) మండల నాయకులు తమ నివాసం వద్ద ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ మాట్లాడుతూచట్టసభలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించేందుకు గొప్ప అవకాశం అని అన్నారు. నేటికీ నల్గొండ జిల్లాలో సాగునీరు తాగునీరు లేక వర్షాలపై ఆధారపడి జీవిస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకు పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాగునీటి తాగు నీటి కష్టాలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి , సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మీర్యల భరత్ , వరికుప్పల ముత్యాలు , యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి , యాట యాదయ్య , కల్వలపల్లి గ్రామ కార్యదర్శి వంటెపాక అయోధ్య, మునుగోటి స్వామి , యాస రాణి వంశీకృష్ణ పాల్గొన్నారు.

పండ్ల తోటలు, కూరగాయల సాగుతో అధిక లాభాలు

నవతెలంగాణ - వేములపల్లి

పండ్ల తోటలు, కూరగాయల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన శాఖ అధికారి షేక్ నసీమా తెలిపారు. గురువారం మండలంలోని మొలక పట్నం గ్రామంలో సాగుచేసిన పండ్ల తోటలను, అంతర్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిందు సేద్యం ద్వారా సాగుచేసే రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉన్నాయన్నారు. ఆయిల్ ఫామ్ తోటలకు, కూరగాయల తోటలకు కేటగిరీలుగా ప్రభుత్వం నుండి 100% వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసిన మైనార్టీ సెల్ జిల్లా చైర్మెన్ సలీం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎంఏ సలీం అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం గురువారం పట్టణంలోని 39 వార్డులో రేషన్ కార్డుల లబ్దిదారులు లక్ష్మమ్మ, నాగమణి ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జీ చాంద్ సుల్తానా తో కలిసి మాట్లాడారు. రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం ను ప్రతి పేదవారికి అందిస్తున్నదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదవానికి తినటానికి తిండి,ఉండటానికి ఇల్లు, పిల్లల చదువుల కోసం విద్య,ఉచిత కరెంటు అన్న నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందన్నారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చేదుకే చౌక్ దారుల దుకాణంలో అందరికీ ప్రతినెల సన్న బియ్యం పంపిణీ చేసిందన్నారు.పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాకలి లక్ష్మమ్మ, దైద నాగమణి, నిజాముద్దీన్, రామ నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రై తులు సద్వినియోగం చేసుకోవాలని మునగాల తాహసీల్దారు వలి గొండ ఆంజనేయులు అన్నారు. గురువారం కొక్కిరేణి పిఏసిఎస్ ఆధ్వర్యంలో గణపవరంలో ఏర్పా టు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆ యన ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పా టించి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని సూచించారు.నిబంధ నల మేరకు ధాన్యంలో తేమ శా తం17 వరకే వుండాలన్నారు. ధా న్యంలో తాలు.మట్టి.లేకుండా చూసుకోవాలన్నారు.కల్లాల్లోని ధా న్యం ఎప్పటి కప్పుడు కాంటాలు వేసి మిల్లులకు తరలించాలన్నా రు. రైతులకు ఏలాంటి ఇబ్బందు లు లేకుండా చూడాలని నిర్వాహ కులకు సూచించారు.ఈ కార్యక్ర మంలో కొక్కిరేణి సొసైటి చైర్మన్ చందా చంద్రయ్య,సంఘ వైస్ చై ర్మన్ చెన్నారెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మెన్ మేదరమెట్ల వెంకటేశ్వ రరావు,ఎంపిడిఓ రమేష్ దీన్ ద యాల్,ఎం.ఎ.ఓ.బుంగా రాజు,లిఫ్ట్ చైర్మెన్ పోతుగంటి సోమేశ్వర రావు,వ్యవసాయ విస్తరణాధికారి రజిత, పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి, సంఘ సిఇఓ గల్లా సుధాక ర్,డైరెక్టర్లు,పాల్గొన్నారు.

శాంతిభద్రతకు విఘాతం కలిగిస్తే చర్యలు సీఐ రాజశేఖర్

నవతెలంగాణ - ఆత్మకూరుఎస్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపై నైనా కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యా పేట రూరల్ సీఐ రాజశేఖర్ అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత చెడు మార్గాలను పెంచుకొని భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని అన్నారు. డ్రగ్స్ గంజాయి హెరాయిన్ లాంటి వాటికి యువత దూరంగా ఉండాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ కానిస్టేబుల్ రమేష్, లింగరాజు, వెంకటేశ్వర్లు, పవన్, నరేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ వికాసం దరకాస్తులను అందజేయండి

నవతెలంగాణ-మోతే

లబ్ధిదారులు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న రాజీవ్ వికాసం పారాలను డాక్యుమెంటరీ యుక్తంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

సేంద్రీయం వైపు.. రైతన్న చూపు..!

పశువుల పేడపై రైతుల ఆసక్తి

ట్రాక్టర్ల సాయంతో పొలాలకు తరలింపు

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు



నవతెలంగాణ-పెద్దవూర

సేంద్రియ ఎరువు లపై అన్నదాత లు ఆసక్తి చూపుతున్నా రు. రసాయన ఎరువు ల వాడకంతో భూసా రం దెబ్బతిం టుందని, ఏడాది పాటు నిల్వ ఉంచిన పేడను రైతులు ట్రాక్టర్ల ద్వారా పొలాలకు తరలిస్తున్నారు. పెద్దవూర మండలంలో 80 శాతం మంది వ్యవసాయం పై ఆధారపడి ఉంటాయి. ఈ ప్రాంత రైతులు ఎక్కువగా పాడి పశువులను పెంచుతుంటారు. ఏటా 80 వేల ఎకరాల్లో పంట సాగుచేస్తారు. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతుండడంతో రైతులు సేంద్రియం వైపు మొగ్గు చూపుతున్నారు.

పంటకు పోషకాలు సేంద్రీయ ఎరువులు

పంటలకు ప్రధానంగా నత్రజని, భాస్వరం, పొటాష్ (ఎస్-పీ-కే),పోషకాలు (మైక్రోన్యూటియట్స్) అవసరం ఉంటుంది. పశువుల ఎరువులో 0-5-15 శాతం నత్రజని,0.3-0.9 శాతం భాస్వరం,0.5 -1.9 శాతం పొటాష్.. కోళ్ల ఎరువుల్లో 2.3-3.0 శాతం నత్రజని,1.2-2.0 శాతం భాస్వరం, 1-2 శాతం పొటాష్.., గొర్రెలు,మేకల ఎరువులో 0.2 -0.7 శాతం నత్రజని,0.4-0.6 శాతం భాస్వరం, 0.1 %-% 3.0 శాతం పొటా ష్., వర్మీ కంపోస్టులో 1.5-6.0 శాతం నత్రజని, 1.05-2.2 శాతం భాస్వరం,11 %-% 1.75 పోషకాలు ఉంటాయి.

సేంద్రియ ఎరువులతో అధిక పోషకాలు.. రైతు వాసుదేవుల రవీందర్ రెడ్డి (రైతు-వాసుదేవుల రవీందర్‌రెడ్డి ఉట్లపల్లి)

సేంద్రియ ఎరవులు వాడకంతో భూమిలో అధిక పోషకాలు ఉంటాయి.భూసారం తగ్గకుండా ఉంటుంది. పెట్టుబడి కూడా తక్కువగా వస్తుంది. రోగ నిరోధకశక్తి ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయాధి కారులు సేంద్రియ ఎరువుల వాడకం పై రైతులకు వ్యవసాయాధి కారులు అవగాహన కల్పిస్తే మేలు జరుగుతుంది.

రైతులను చైతన్యపరుస్తాం

సందీప్ రెడ్డి మండల వ్యవసాయాధికారి-పెద్దవూర

రసాయన ఎరువుల వాడకంతో భూసారానికి కలిగే నష్టం గురించి వివరిస్తున్నాం. పశువుల పేడలో లభించే పోషకాలతో పాటు ఎక్కువ దిగుబడి పొందే పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నాం.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలం లోని ఏపూర్ గ్రామం లో గాయత్రి ఏఎంసిఎస్ దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ దామిడి రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి దాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివమూర్తి కాంగ్రెస్ గ్రామ శాఖా అధ్యక్షులు బుడిగ లింగయ్య, కళ్లెపెల్లి చంద్రమోహన్, గొట్టిముక్కుల మల్లారెడ్డి ,నాగమణి, శేఖర్ రెడ్డి, దయాకర్రెడ్డి అవిరె అప్పయ్య, సానబోయిన ఉపేందర్, మల్లయ్య, గంగయ్య, నాగరాజు, భద్రారెడ్డి, నర్సయ్య, శ్రవణ్, కలకోట రాంరెడ్డి, మధుసూదన్, పాల్గొన్నారు.

ధాన్యానికి బోనస్ పొందండి

నవతెలంగాణ-మోతే

ఐకెపి ప్రాథమిక సహకార పరపతి సంఘాలలో వరి ధాన్యము అమ్ముకొని బోనస్ పొందాలని అన్నదాతలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు గురువారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో ఆయన సిరికొండ ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఉప చైర్మన్ మదర్ బ్యాంక్ డైరెక్టర్లు మండది శివరంజన్ రెడ్డి పందిరి వెంకటరెడ్డి రైతులు కోల లింగయ్య పజ్జూరి చిన్న వెంకన్న మండవ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ మట్టి పెల్లి వెంకన్న బ్యాంకు సీఈఓ బాణాల అనంతరెడ్డి బ్యాంకు సిబ్బంది శ్రీను సతీష్ మధు రైతులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు వరం

నవతెలంగాణ-నేరేడుచర్ల

కల్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు వరమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కును లబ్దిదారులు 11వ వార్డుకు చెందిన కల్లూరి పద్మకు మునిసిపల్ మాజీ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ వైస్ చైర్మెన్ తాళ్ల సురేష్ రెడ్డిలతో కలిసి వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో నేరేడుచర్ల పట్టణం అన్ని విధాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకెళ్తుందని, అర్హులైన పేదలందరు సన్న బియ్యం తింటున్నారని, నేడు మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణం ప్రయాణిస్తున్నారని, ఉచిత విద్యుత్ తో పేదలందరికీ ఉచిత కరెంటు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి, షేక్ ఇస్తియాక్, శ్రీరామ్ రెడ్డి, సుఖేందర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ప్రజావ్యతిరేక ప్రధాని మోడీ

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

నవతెలంగాణ-హుజూర్ నగర్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక శక్తిగా పనిచేస్తూ దేశంలోని కార్మికుల హక్కులను కాల రాస్తున్నాడని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. కార్మిక విరోధి ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తున్న మతతత్వ పార్టీని సమాధి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంక్షేమ బోర్డు పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని నిర్మాణ రంగంలో కార్మికులకు ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైన రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభకు జెట్టి ప్రసాద్ అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ ప్రాంతీయ గౌరవాధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ముడుసు పాపారావు ,కామన్ నవీన్ ఎం వెంకటేశ్వర్లు పాలడుగు రాజు శంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మూడుసు పాపారావు, ఉపాధ్యక్షులుగ దగ్గుపాటి సత్యానందం, భారతం చిన్న పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా కామళ్ల ఆనంద్, బండి భాస్కర్, కోశాధికారిగా బొప్పన రాజు ఎన్నికయ్యారు.

బీఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చింతలపాలెం

వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ హుజుర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి పోస్టర్ ఆవిష్కరణ చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని తెలిపారు. సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండలపార్టీ అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ నగేష్ రాథోడ్, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఉసిరి కాయల వెంకట్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉంగరాల సైదా, సైదయ్య నరేష్, జనిగ వెంకటేశ్వర్లు, చందర్ రావు, ఉపేంద్ర, మహాత్మయ, గోవింద రెడ్డి, రామకోటి రెడ్డి, మహబూబ్బీ, పోతం శెట్టి శ్రీను, చిలక రోషి రెడ్డి, వెంకట రంగా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ల రెడ్డి, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని తహసీల్దార్ ఎస్కే జమీరుద్దీన్ ఆదేశించారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతుల వద్ద నుండి కలయాపన లేకుండా త్వరితగతిన కొనుగోలు చేయాలన్నారు. కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనీస వసతులు కల్పించాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని తడి లేకుండా ఆరబెట్టుకొని తీసుకొని రావాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీఓ సత్యానాయక్, మండల వ్యవసాయ అధికారి జానీ మియా, ఏఈఓలు, కొనుగోలు కేంద్ర ఇన్చార్జీలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఎల్ ఓసీ అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో కేతపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కందికంటి అశోక్ అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.3 లక్షల ఎల్ఓసీ కాపీని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

గోపాలమిత్ర సేవలు పాడి రైతులందరూ వినియోగించుకోవాలి

ఈవో రాజశేఖర్

నవతెలంగాణ-పెద్దవూర

పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న గోపాలమిత్ర సేవలను ప్రతి ఒక్క పాడి రైతులు వినియోగించుకోవాలని నల్గొండ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్యకార్యా నిర్వహణ అధికారి రాజశేఖర్ అన్నారు మండలంలోని పోతునూర్ క్లస్టర్ పరిధిలో గల సంగారం గ్రామంలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించి మాట్లాడారు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేలు జాతి ఆడ దూడల వీర్యాన్ని గోపాల మిత్రుల ద్వారా గేదెలకు గాని ఆవులకు గాని కృత్రిమ గర్భధారణ ద్వారా చేయించి ఆడదూడలు పుట్టే విధంగా ప్రతి ఒక్క రైతులు సహకరించాలని కోరారు. అలాగే ఉచిత గర్భకోశ వ్యాధుల క్యాంపులను రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు తద్వారా చూడు కట్టని పశువులు ఒట్టిపోయిన పశువులో మళ్లీ ఎదకు వచ్చి కట్టే అవకాశం ఉందని తెలిపారు పశుగణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన గోపాల మిత్రులకు సూచించారు అనంతరం రైతులతో మాట్లాడి పశువులకు పశ్పోషణపై అవగాహన కల్పించి పచ్చి గడ్డి మరియు దాణాలను పశువులకు అందించి అధిక దిగబడును పొందాలని ఆయన కోరారు కార్యక్రమంలో సూపర్వైజర్ సిహెచ్ రవికిరణ్ గోపాల మిత్రులు గాలి లింగారెడ్డి,మధుసూదన్ రెడ్డి వెంకన్న, తదితరులు ఉన్నారు.

మీ-సేవ కేంద్రాల లో అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

ఈ- జిల్లా మేనేజర్ దుర్గారావు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం నిర్దేశించిన చార్జికంటే అధిక చార్జీలు వసూలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ- జిల్లా మేనేజర్ దుర్గారావు మీ-సేవ కేంద్రాల నిర్వహకులను హెచ్చరించారు. గురువారం ఆయన నల్లగొండ తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి నల్గొండ పట్టణంలోని సుమారు 15 మీ-సేవ కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రస్తుతము రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల కై వచ్చిన దరఖాస్తుల డేటా ఎంట్రీ, వాటికి మీ-సేవ నిర్వాహకులు తీసుకుంటున్న ఫీజులు తదితర అంశాలను పరిశీలించి ఎవరు అధిక ఫీజులు వసూలు చేయడం లేదని, అక్రమాలకు పాల్పడటం లేదని నిర్ధారించుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ మీ- సేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే చార్జీలు తీసుకోవాలని అలా కాదని ఎక్కువ వసూలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల డేటా తో పాటు, భవిష్యత్తులో వచ్చే వాటిని కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్వహించాలని కోరారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి

నవతెలంగాణ:-నార్కట్ పల్లి

బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో పార్టీ ఆవిర్భవ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని జెడ్పీ మాజీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నార్కట్‌పల్లి చిట్యాల మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం గురువారం నార్కట్ పల్లి లోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను సా కారం చేసిన పార్టీ బీఆర్ ఎస్ అని ఒకే ఒక్కడిగా మొదలైన కేసీఆర్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడి త్యాగాలు పోరాటాల ద్వారా తెలంగాణను సాధించారన్నారు. స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రమంతా తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుని ప్రజల అభీష్టం మేరకు స్వర్ణ యుగాన్ని తలపించేలా పాలన సాగించి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపి దేశం మొత్తాన్ని తెలంగాణ వైపు చూసేలా చేసిన నాయకుడు కేసీఆర్ అని రాబోయే భవిష్యత్తు బీ ఆర్ఎస్ పార్టీ దేనని వారు ధీమా వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

నవ తెలంగాణ -కేతపల్లి

అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వస్తువులను కల్పించాలని కేతపల్లి తాసిల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి చెప్పారు.గురువారం మండలంలోని చీకటిగూడెం, కొత్తపేట పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేతేపల్లి తహసీల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి వ్యవసాయ అధికారి బి పురుషోత్తం తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు మౌలిక వసతులు,ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కేంద్రం నిర్వాహకులు నాణ్యమైన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి త్వరితగతిన మిల్లులకు పంపించాలని,దిగుమతి అయిన ధాన్యం ట్రక్ షీట్స్ వెంటనే తెచ్చుకొని బిల్స్ చేసి త్వరగా రైతులకు ఎం.ఎస్.పి ధర చెల్లించాలని ఆదేశించారు. అదేవిధంగా రైతుసోదరులందరు కూడా తమయొక్క ధాన్యాన్ని ఎలాంటి మట్టిపెల్లలు,తాలు లేకుండా శుభ్రంగా చేసుకోని 17 శాతం తేమ వచ్చేవరకు ఆరబెట్టాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తేమశాతం ఇతర నాణ్యత ప్రమాణాలు జాగ్రత్తగా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ,ఏఇఓ జి బాలరాజు పిఎసిఎస్ కేంద్రం నిర్వాహకులు , రైతుసోదరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేస్తాం

రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవ తెలంగాణ-ఆలేరు టౌను



వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,,ఆలేరు వ్యవసాయ మార్కెట్లో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి వరి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మదర్,పిఎసిఎస్ చైర్మన్ మొగులగని మల్లేష్ గౌడ్, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురహరి, తాసిల్దార్ కి అంజిరెడ్డి, మండల అభివృద్ధి అధికారి సత్యం ఆంజనేయ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ఏ ఎస్ శ్రీనివాస్, పిఎసిఎస్ సీఈవో ఇందూరి వెంకటరెడ్డి, ఎస్సై రజనీకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే వెంకటేశ్వరరాజు,ఎం ఎ ఎజాజ్ ,గంధ మల్ల అశోక్, గాదె సోమిరెడ్డి, ఆరె ప్రశాంత్, జగతయ్య ,మామిడాల అశోక్, బండ వీర మల్లయ్య, దూసరి మురళి, మార్కెట్ డైరెక్టర్లు, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ శ్వేత అన్నారు.గురువారం స్థానిక 4వ వార్డు దుబ్బ తండలో ఆమె ఎస్ ఎల్ ఎఫ్ 2 ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని 11 ఐకేపీ కేంద్రాల కు గాను ఆరు ఐకెపి కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సి ఓ ఉమారాణి, ఐకెపి కేంద్ర నిర్వాహకులు ధరావత్ నాగు నాయక్, ఆర్పీ ఎల్లోరా, వాల్యా నాయక్, పీకా నాయక్, వెంకన్న నాయక్, మోతిలాల్ నాయక్, తులసి రామ్, భిక్షం, చారి, పాండు, పోర్యా నాయక్, రవి, లక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మెన్ చైతన్య రెడ్డికి సన్మానం

నవ తెలంగాణ-ఆలేరు టౌను

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని , స్థానిక మహిళలు గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు వనజా రెడ్డి, మొగిలిపాక యాదమ్మ జట్ట బాలమణి, లక్ష్మి, పద్మా ,లక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం

ఎమ్మెల్యే బీఎల్ఆర్ ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్



నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం గురువారం పట్టణంలో పలు రేషన్ కార్డు లబ్ధిదారులల ఇండ్లలో సహపంక్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ వల్ల పేదల కడుపు నిండుతుందని చెప్పారు ఎక్కడికెళ్లి ఎవరిని అడిగిన కడుపునిండా అన్నం తింటున్నామని చెప్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

కానూరీ వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-ఆలేరుటౌను

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఎన్టీఆర్ నాయకులు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య స్థాపకుడు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయమని అరుణోదయ రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం సిపిఐఎంఎల్, ఎన్డిఆర్ కార్యాలయంలో డీవిజన్ కమిటీ ఆధ్వర్యంలో కానూరు వెంకటేశ్వరరావు 10వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సబ్ డివిజన్ కార్యదర్శి ఎ రాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. శ్రద్ధాంజలి ఘటిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ వరలక్ష్మీ, చంద్రయ్య, రాజయ్య, నాగరాజు, శ్రవణ్, మల్లయ్య, లక్ష్మయ్య, సాయిలు, సునీల్, అంజయ్య పాల్గొన్నారు.

జార్జిరెడ్డి 52వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌను

విద్యార్థి ఉద్యమ నేత జార్జిరెడ్డి 52వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని కోరుతూ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆలేరు మండల కేంద్రంలో న్యూడెమోక్రసీ కార్యాలయంలో గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ యూనివర్సిటీలో విద్యార్థుల హక్కుల కోసం జార్జి రెడ్డి పోరాడారన్నారు. విద్యార్థి ఉద్యమ నేత సంస్కరణ సభలు విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాచకొండ ఉదయ్, మామిడాల మధు, మామిడాల మహేష్ ,ఎలగందుల సిద్దులు, గడ్డం క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -తిరుమలగిరి

తిరుమలగిరి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ 42వ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, నియోజకవర్గ ప్రెస్ ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, మైనార్టీ సెల్ చైర్మన్ హఫీజ్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పూలే జయంతిని బహుజనులంతా ఘనంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

భారతదేశ తొలి సామాజిక ఉద్యమకారుడు, జ్యోతిరావు పూలే 199వ జయంతి నీ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా, బీసీలంతా ప్రతి ఒక్కరు గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బిసి కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడారు. పూలే ఆశయాలను, సమాజానికి చేసిన వారి సేవలను, బీసీలంతా గుర్తుకు తెచ్చుకోవాలని.. వారిని ఆదర్శంగా తీసుకుని బహుజన నాయకులంతా భవిష్యత్తులో ముందుకు నడవాలన్నారు. రేపు బోనగిరి జిల్లా కేంద్రంలో, జగదేకపూర్ చౌరస్తా లో పూలే విగ్రహం వద్ద జరగబోయే పూలే 199వ జయంతి అధికారిక కార్యక్రమంలో బీసీలు అంతా అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగిర్, సాబన్కార్ వెంకటేష్, అశోక చారి, గాజుల క్రాంతి కుమార్, గుండెబోయిన సురేష్ యాదవ్, శ్యామ్, రాజు, శేఖర్, శరత్, శివ, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో వర్షం

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. ఈ యాసంగి సీజన్లో పంటలు వేసిన తర్వాత కరువుతో భూగర్భ జలాలు తగ్గి పంటలు ఎండిపోగా అతివృష్టితో వర్షాలు కురిసి పంట నేలకొరిగి రైతులు నష్టపోయారు యాదాద్రి భువనగిరి జిల్లాలో ముఖ్యంగా తుర్కపల్లి మండలంలో వందలాది ఎకరాలలో ఉన్న మామిడి పంట నేలరాలింది. గురువారం కురిసిన వర్షంతో గాలి దుమారం ఉరుములు మేరప్పుడు రావడంతో జిల్లాలోని మామిడి తోటల్లో మామిడికాయ నేలరాలిపోయింది వరి పంట నష్టం అయింది.కొనుగోలు కేంద్రాల వద్ద సరైన తార్పాన్ లేక ధాన్యము తడిసిపోయింది. ఆరు కాలం కష్టపడి పండించిన పంట నేలకొరవడం తో రైతులు తీవ్రంగా నష్టపోయారు.